TIMES OF VARTHA (09-03-24)f_times of varha main (13-2).qxd 3/9/2024 5:53 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 09 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 244 | పేజీలు 08 | వెల : 6/-




సురేశ్ షెట్కార్ రఘువీర్‌రెడ్డి వంశీచంద్‌రెడ్డి బలరాం నాయక్

## నలుగురు అభ్యర్థులతో కాంగ్రెస్ తొలి జాబితా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే ఎంపి అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేసిన ఎఐసిసి ఎట్టకేలకు శుక్రవారం అభ్యర్థుల మొదటి జాబితాను విడుదలచేసింది. దేశవ్యాప్తంగా 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితాను విడుదల చేయగా అందులో తెలంగాణ నుంచి నాలుగు పార్లమెంట్ స్థానా లకు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి సురేష్ షెట్కార్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి వంశీచంద్‌రెడ్డి, నల్గొండ స్థానానికి కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబా బాద్ పార్లమెంట్ స్థానానికి బలరాంనాయక్ పేర్లను ఎఐసిసి ప్రకటించిది.

## శ్రీరాంసాగర్ జలాశయంలో పడి ముగ్గురు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



నిజామాబాద్ జిల్లా, ముప్కాల్‌లో శివరాత్రి పండగ పూట విషా దం చోటుచేసుకుంది. మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మీ కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద ప్రాజెక్టులో మునిగి ముగ్గురు యువ కులు మృతి చెందారు. స్థానికులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జక్రాన్‌పల్లి మండలం, గన్య తండాకు చెందిన ఆరుగురు యువకులు కారు లో వచ్చి, ముగ్గురు యువకులు స్నానం ఆచరించి పక్కన ఉండగా మరో ముగ్గ రు మరొకసారి స్నా నం చేస్తామని కాలువ ముందర ప్రాజెక్టులో దూకా రు. అయితే, వీరు అందులో పడి గల్లంతయ్యారు. విషయం తెలుసుకొన్న అధికారులు ఎస్ఐ గజ ఈతగాళ్ల కోసం చరవాణి ద్వారా ఫోన్ చేశారు. అనుకున్నంత మంది ఈతగాళ్లు రాకపోవడంతో బాల్కొండ మండలానికి చెందిన ఎస్ఐ గోపి ధై ర్యంతో ఒక అడుగు ముందుకువేసి నీటిలో దూకి గాలింపు చర్యలు చేపట్టి, గల్లంతయిన యువకులను బయటకు తీశారు. మృతులను సాయినాథ్, లోకేష్, మున్నాగా గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకు న్న ఆర్మూర్ ఎసిపి బస్వారెడ్డి బృందం మృతదే హాలను పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానాకు తరలించారు.

## జీవో 3ను తక్షణమే రద్దు చేయాలి

ఓటుకు నోటు కేసు మీద ఉన్న శ్రద్ధ ఆడపిల్లల ఉద్యోగాల కేసు మీద పెట్టలేదు

జీఓ 3 పై త్వరలో గవర్నర్ ను కలుస్తాం

జీఓ తో మహిళలకు తీరని నష్టం


ఇప్పటి వరకు జరిపిన నియామకాల్లో ఎంత మంది మహిళలకు ఉద్యోగాలు లభించాయి అన్నదానిపై వైట్ పేపర్ విడుదల చేయాలి




ఇందిరా పార్కు వద్ద ధర్నాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

# నాలుగేండ్లలో పాతబస్తీకి మెట్రో

- పాతబస్తీపై ఫోకస్!
- 2050 విజన్‌తో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం..
- ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ
- పాతబస్తీ మెట్రో రైల్ నిర్మాణ పనుల శంకుస్థాపనలో సీఎం రేవంత్
- ఇక్కడి నుంచి మెట్రోను ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేస్తాం
- చంచల్‌గూడ జైలు స్థలంలో స్కూల్, కాలేజీ.. మూసీ నదిని సుందరీకరిస్తాం
- మజ్లిస్‌తో కలసి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తానన్న సీఎం
- పాతబస్తీకి మెట్రో సంతోషకరం: అసదుద్దీన్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ మహా నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, పాతబస్తీ ప్రాంతంపై ప్రత్యేక దృష్టిపెడతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 2050 విజన్‌తో పాతబస్తీ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఎంఐఎం పార్టీతో కలసి పనిచేస్తామని చెప్పారు. శు క్రవారం పాతబస్తీ మెట్రోరైల్ నిర్మాణ పనులకు ఫలక్‌నుమా ఫారూక్‌నగర్‌లో సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. "హైదరాబాద్‌లో రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తున్నాం. కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ చేపట్టాం. హైదరాబాద్‌లో పూర్తిస్థాయిలో మెట్రోరైల్ విస్తరిస్తే సామాన్య ప్రజలకు వెసులుబాటుగా ఉంటుంది. 2050 విజన్‌తో పాతబస్తీ ప్రాం తాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. అందరూ ఈ ప్రాంతాన్ని ఓల్డ్ సిటీ అని చిన్నచూపు చూస్తుంటారు. కానీ ఈ ప్రాంతమే ఒరిజినల్ సిటీ. ఓల్డ్ సిటీపై నాకు అవగాహన ఉంది. మా ఊరు(కల్వకుర్తి)కు చాంద్రాయణగుట్ట, సంతోష్నగర్ మీదుగానే వెళతాం. పాతబస్తీలో రోడ్ల నిర్మాణం కోసం ఎంపీ అసదుద్దీన్ కోరిన వెంటనే రూ.200 కోట్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లో ఎక్కడెక్కడో మెట్రోరైల్‌ను ప్లాన్ చేసిన గత పాలకులు పాతబస్తీ మెట్రోను విస్మరించారు. మేం నాగోల్ నుంచి ఎల్‌బీనగర్‌కు, అక్కడి నుంచి చాంద్రాయణగుట్ట, మైలార్ దేవ్‌పల్లి, పి-7 రోడ్డు మీదుగా ఎయిర్‌పోర్టుకు మెట్రోను అనుసం ధానం చేస్తాం. దీంతోపాటు రాజేంద్రనగర్‌లో నిర్మించనున్న హైకోర్టు వరకు, రాయదుర్గం-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మియాపూర్-ఆర్సీపురం వరకు మెట్రోను విస్తరిస్తాం. మీరాలం ట్యాంక్ వద్ద రూ.363 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడతాం.

### అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే..

మెట్రోరైల్, ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్ట్ అన్నీ కాంగ్రెస్ హయాంలోనే నిర్మించాం. 2004 నుంచి 2014 మధ్య హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి తాగునీటిని తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌దే. మూసీ నదిని సుందరీకరించి, దేశంలోనే చక్కటి టూరిస్ట్ స్పాట్‌గా మారుస్తాం. ఇందులో భాగంగానే అక్బరుద్దీన్ ఒవైసీతో కలసి లండన్‌లో థేమ్స్ నదిపై అధ్యయనం చేశాం. గుజరాత్‌లో సబర్మతీ నదిని అభివృద్ధి చేసిన ప్రధాని మోదీ.. ఇక్కడ గండిపేట నుంచి 55 కిలోమీటర్ల పొడవునా మూసీ సుందరీకరణకు కూడా కేంద్ర నిధులు వెచ్చించాల్సిన అవసరం ఉంది. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చినది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే. నేను కూడా మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తా. అందుకే మైనార్టీ శాఖ, మున్సిపల్ శాఖలను నా వద్దే ఉంచుకున్నా.

### చంచల్‌గూడ జైలును తరలిస్తాం

చంచల్‌గూడ జైలును హైదరాబాద్ నగరం వెలుపలకు తరలిస్తాం. ఆ స్థలంలో కేజీ, పీజీ క్యాంపస్ ద్వారా విద్యను అందిస్తాం. ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవనాన్ని నిర్మిస్తాం. 1994-2004 మధ్య టీడీపీ, 2004-2014 కాంగ్రెస్, 2014-2023 వరకు బీఆర్ఎస్ పాలించాయి. నేను 2024 నుంచి 2034 వరకు ముఖ్యమంత్రిగా ఉ ండి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.."అని సీఎం రేవంత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మజ్లిస్ ఎమ్మెల్యేలు ముబీన్, మీర్ జుల్ఫీకర్ అలీ, జాఫర్ హుస్సేన్ మేరాజ్, అహ్మద్ బలాలా, ఎమ్మెల్సీ రియాజుల్ హుఫెండీ, ప్రభుత్వ సలహారు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, తీగల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పాతబస్తీకి మెట్రో సంతోషకరం: అసదుద్దీన్ ఒవైసీ

పాతబస్తీకి మెట్రో రైల్ వస్తుండటం సంతోషకరమని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఇది అందుబాటులోకి వస్తే పాతబస్తీ నుంచి నిత్యం 10-15వేల మంది హైటెక్ సిటీకి వెళతారని చెప్పారు. సీఎం రేవంత్ పాతబస్తీ అభివృద్ధిపై దృష్టి సారించడం శుభ పరిణామమని పేర్కొన్నారు. సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌ను కూడా ఈ ప్రాంతం నుంచి తరలించాలని కోరారు. డీఎస్సీని ఉర్దూ మాధ్యమంలో కూడా నిర్వహి ంచాలని విజ్ఞప్తి చేశారు. మూసీ సుందరీకరణకు తాము పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెప్పారు. దేశంలో విద్వేషాన్ని నింపుతున్న వారిని అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## పార్టీ మారడం లేదు..

### స్పష్టం చేసిన మల్లారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మాజీ మంత్రి మల్లారెడ్డి శు క్రవారం కలిశారు. మల్లారెడ్డితో పాటు ఆయన కుమారుడు భద్రారెడ్డి కూడా వెళ్లారు. లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని భద్రారెడ్డి కేటీఆర్‌కు తెలిపినట్లు సమాచారం. మరో వైపు గురువారం సీఎం రేవంత్ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలవడంపై మల్లారెడ్డి కేటీఆర్‌కు వివరణ ఇచ్చారు. తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి చెందిన కాలేజీ భవనాల కూల్చివేత అంశంపై కలిసినట్లు పేర్కొన్నారు. తాను పార్టీ మారడం లేదని మల్లారెడ్డి స్పష్టం చేశారు. గత నెలలో మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ మల్కాజ్‌గిరి ఎంపీ స్థానానికి తన కుమారుడు భద్రారెడ్డి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## 12న రాష్ట్రస్థాయి మహిళా సదస్సు

### టెలికాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురసరించుకొని ఈ నెల 12న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి మహిళా సదస్సును నిర్వహించ నున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. దాదాపు లక్ష మంది స్వయం సహాయక బృందాల సభ్యులతో నిర్వహించే ఈ సదస్సుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. ఈ నేపథ్యంలో పరేడ్‌గ్రౌండ్‌లో చేసే సభా ప్రాంగణం, పారింగ్ తదితర ఏర్పాట్లపై శాంతికుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధి కారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీజీపీ రవిగుప్తా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రోడ్లు, భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీని వాసరాజు, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు.

## మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సామాజిక అసమానతల గోడలు కూల్చడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని నమ్ముతున్నట్టు తెలిపారు. హైదరాబాద్ గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో రూ.20 కోట్లతో నిర్మించిన మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ శు క్రవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. సమాజంలో ముస్లిమ్‌ల పిల్లలకు సరైన విద్య అందించడం ద్వారా ఘణనీయమైన మార్పుకు నాంది పలుకవచ్చన్నది తన విశ్వాసమన్నారు. ఇబ్రహీంబాగ్‌లో తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల, పాఠశాల భవనాన్ని ప్రారంభించడంతో ఒక ముందడుగు వేశామన్నారు. మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉ ందని, అన్ని విధాలుగా వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఉన్నత నాణ్యమైన విద్య అందించేందుకు తమ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. మైనార్టీల కోసం నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలలు మరిన్ని చూడాలనుకుంటున్నట్టు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలను సీఎం ప్రారంభించడం సంతోషకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌తో కలిసి 2020లో ఈ పాఠశాల, కళాశాల భవనాల నిర్మాణానికి తాను శంకుస్థాపన చేసినట్టు గుర్తు చేశారు. రూ.20 కోట్లతో జీ ప్లస్ -4 అంతస్తులు, విద్యార్థులు ఆడుకోవడానికి ఖాళీ స్థలం, 28 తరగతి గదులు, కనీసం 500 మంది విద్యార్థులు ఉండేందుకు వీలుగా దీన్ని నిర్మించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు కౌసర్ మొహియుద్దీన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, జీహెచ్ఎంసీ కమిషనర్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
09-03-2024



## కన్నుల పండుగగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శివరాత్రి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం అశేష భక్తజనుల సమక్షంలో కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి స్వామివారి తరుపున ఆకునూరి లక్ష్మీనారాయణ, వీరలక్ష్మి దంపతులు, అమ్మవారి తరుపున బోగోజు సత్యనారాయణ, లీలావతి దంపతులు, బోగోజు రవీంద్ర చారి, దీపిక దంపతులు కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారులు భీమోజు రమణాచార్యులు, భీమోజు కుశకుమార్, విజయగిరి సిద్ధార్థ శర్మ లు వేద మంత్రాలతో, శాస్త్రోక్తంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రేవెళ్లి రాజయ్య, పూసాల శ్రీనివాస్, కటుకోజ్వల వేణు, ముత్తోజు రాజు, వలబోజు రాజయ్య, కాగితాల చంద్రమౌళి, కస్తూరి నరసింహ చారి, గొల్లపల్లి బ్రహ్మచారి, కస్తూరి శ్రీనాథ్,వలబోజు బ్రహ్మచారి, మొగులోజు సాయి, ఏదులాపురం రమేష్, సల్లోజు రాజు, వలబోజు రాజకిషోర్, పూసాల రాజేందర్, వేమునూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర

### శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి దంపతులు

### వేకువ జాము నుంచే పోటెత్తిన భక్తజనం

( టైమ్స్ ఆఫ్ వార్త - మధిర )

హర హర మహాదేవ శంభో శంకర అంటూ హరి నామ స్మరణతో శివాలయాలు మారుమోగాయి. మహాశివరాత్రి సందర్భంగా మధిరలోని వైరా నది ఒడ్డున ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి శుక్రవారం వేకువ జామునే భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను అభిషేకాలను నిర్వహించారు. ఆలయానికి చేరుకునే ముందు భక్తులు వైరా నదిలో పైపులైన్ల ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక షవర్ల ద్వారా పుణ్య స్నా నలను ఆచరించారు. మృతి చెందిన తమ బంధువుల ఆత్మలకు శాంతి చేకూరాలని వైరా నదిలో పిండ ప్రధానాలు చేశారు. మృత్యుంజయ స్వామి ఆలయంలో మధిర శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క దంపతులు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ మృత్యుంజయ స్వామి కరుణాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు



తెలిపారు. ఆలయం వద్దకు చేరుకున్న ఉపముఖ్యమంత్రి కి ఆలయ ప్రధాన అర్చకులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ శర్మ, ఈవో జగన్మోహన్రావు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజా కార్యక్రమాలను నిర్వహించి వేదమంత్రాలతో ఆశీర్వదించి పట్టు వస్త్రాలను బహుకరించారు. పూజా కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం భట్టి తనయుడు సూర్య విక్రమాదిత్య కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, పాటిబండ్ల సత్యంబాబు, కౌన్సిలర్లు మల్లాది సవిత, కోనా దని కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మధిర మాజీ శాసనసభ్యులు కొండ బాల కోటేశ్వరరావు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను అందించారు. అదేవిధంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వర్తక సంఘం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా మధిర సిఐ మధు ఆధ్వర్యంలో టౌన్, రూరల్ ఎస్సైలు సంధ్య, లక్ష్మీ భార్గవి తమ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సింగరేణి మైదానంలోని సమస్యలు పరిష్కరించండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సింగరేణి మైదానంలో అనేక సమస్యలు నెలకొన్నయని దీంతో మైదానానికి వచ్చే వాకర్స్, క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మైదానంలోని సమస్యలు పరిష్కరించాలని వాకర్ షేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సింగరేణి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల క్రితం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ నిర్మించారని, కొన్ని సంవత్సరాల క్రితం వర్షాల కారణంగా వాకింగ్ ట్రాక్ పై గుంతలు ఏర్పడి, ఇబ్బందికరంగా మారిందన్నారు. అదేవిధంగా మైదానం చుట్టూరా ఉన్న గోడలకు గేట్లు లేకపోవడంతో పశువులు మైదానంలోనే తిరుగుతున్నాయని, వెంటనే గోడలకు గేట్లు బిగించాలని కోరారు. అదే విధంగా మైదానంలోని ఇతర సమస్యలను సైతం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్ షేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికుల సమస్యలపై శ్రద్ధ చూపని సింగరేణి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో పనిచేసి రిటైర్మెంట్ అయిన కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో, వారికి రావలసిన ప్రయోజనాలు అందించడంలో సింగరేణి యాజమాన్యం శ్రద్ధ చూపడం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు ఆరోపించారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారికి రావలసిన ప్రయోజనాలు వారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఏరియా జిఎం కార్యాలయంలో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బొగ్గు గని కార్మికులకు 11వ వేతన ఒప్పందం జరిగి రెండు సంవత్సరాలు పైగా గడిచిన సింగరేణి ఇప్పటివరకు కొత్త బేసిక్ ప్రకారం రిటైర్డ్ కార్మికులు పెన్షన్ చెల్లించడం లేదని, అదేవిధంగా పెన్షన్ ఏరియర్స్ బకాయిలు సైతం చెల్లించ లేదని ఆరోపించారు.



గ్రాట్యూటి సైతం 20 లక్షల తక్కువగా వచ్చిన వారికి కొత్త బేసిక్ ప్రకారం లెక్కించి చెల్లించాలని, అదేవిధంగా ఎంఎంసి తీసుకునే వారికి సైతం రావలసిన బకాయిల చెల్లించాలన్నారు. కార్మికులు రిటైర్మెంట్ అయిన రోజునే వారికి రావలసిన పెన్షన్ ఆర్డర్ కాపీని,సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డును అందజేయాలని, గతంలో మాదిరి బెనిఫిట్స్ అన్ని అదే రోజు చెల్లించాలని డిమాండ్ చేశారు. పదోవేతన ఒప్పందంలో కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు ఇవ్వాలన్న దాన్ని నేటికీ అమలు చేయడం లేదని, వెంటనే వెయ్యి రూపాయల కనీస పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 2018 దిగిపోయిన కార్మికులకు 20 లక్షల గ్రాట్యూటి చెల్లించాలన్నారు. అదేవిధంగా వివిధ పనుల నిమిత్తం దూర ప్రాంతాల నుండి జిఎం కార్యాలయానికి వచ్చే కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు కార్యాలయంలో సేద తీరాలన్నా, వేచి చూడాలన్నా కనీసం కూర్చునెందుకు సరైన వసతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిఎం కార్యాలయానికి వచ్చే సందర్శకులు కోసం త్రాగునీరు వసతి ఉండే విధంగా గదిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, లింగాల రమేష్, రిటైర్మెంట్ కార్మికులు రవీందర్ రెడ్డి, బాపు, నాగయ్య, రమణ, రాజయ్య, నరసయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివ నామస్మరణతో మార్మోగిన పట్టణం

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలం, పట్టణంలో మహా శివుని నామ స్మరణ, భజనలతో మార్మోగింది. మండలం, పట్టణంలోని అన్ని శైవాలయలలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు సమీప శివాలయాలను చేరుకొని, మహా శివుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని ప్రజలు ఉదయాన్నే నదీ స్నానానికై సమీపంలోని గోదావరి నదికి చేరుకొని, నది జలాలను తీసుకువచ్చి, ఎంతో భక్తిశ్రద్ధలతో శివునికి ప్రత్యేక పూజల్లో ఉపయోగించారు. అదేవిధంగా శివునికి ఎంతో ప్రీతికరమైన బిల్వాలు, పత్రాలు, పూలు, పండ్లు, పూజ సామాగ్రి, బోనాలు, జాగరణ సామాగ్రి తదితర వాటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో బారులు తీరారు. పట్టణ చుట్టుపక్కల ప్రాంతాల నుండి చిరువ్యాపారులు ఉదయాన్నే పట్టణ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో పూజా సామాగ్రి, వివిధ రకాల పండ్లను తీసుకువచ్చి, విక్రయించారు. దీంతో పట్టణంలోని మార్కెట్



ప్రాంతం జన సమూహంతో కిక్కిరిసిపోయి, పండుగ శోభను సంతరించుకుంది. శివరాత్రి మహోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని అన్ని శైవాలయాలు శోభాయ సుందరంగా అలంకరించారు. మహా శివరాత్రి సందర్భంగా మహా శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం, లింగోద్భవ సమయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని శివ భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో భారీ ఎత్తున మహాశివరాత్రి పూజా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ శివకేశవాలయంలో మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, మహాశివునికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన శశిధర్ రెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కోలాటంలో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్న భాగ్యలక్ష్మి టీం



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆధ్వర్యంలో పట్టణంలోని సిఆర్ క్లబ్లో గురువారం నిర్వహించిన సాంస్కృతక కార్యక్రమాలలో కోలాటంలో వల్లాల భాగ్యలక్ష్మి టీం ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా టీం సభ్యులు వల్లాల భాగ్యలక్ష్మి, ఎలగందుల విజయ, కనకం లావణ్య, లలిత, సృజన, పోలు గీత, భారతి, రమ లను ఏరియా జిఎం ఏ మనోహర్, సింగరేణి సేవ సమితి ఏరియా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్ లు అభినందిస్తూ, బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

## ఎస్టిపిపి కి అత్యల్ప నీటి వినియోగానికై జాతీయ అవార్డు

### అభినందనలు తెలిపిన సింగరేణి సిఎండి ఎన్ బలరామ్

### ఈ అండ్ ఎం డైరెక్టర్ డి సత్యనారాయణ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లాలోని జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం(ఎస్టిపిపి) కి జాతీయస్థాయిలో నీటి వినియోగ సామర్థ్యంలో అత్యుత్తమ యూనిట్ గా అరుదైన అవార్డును అందుకుంది. ప్రతిష్టాత్మక కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో గురువారం న్యూఢిల్లీలో జరిగిన ద్వితీయ జాతీయస్థాయి అత్యుత్తమ థర్మల్ ప్లాంట్ల బహుమతి ప్రదానోత్సవ వేడుకలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బెస్ట్ నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డును అతిథులు సింగరేణి ప్రతినిధులకు అందజేశారు.జాతీయస్థాయిలో 500 మెగావాట్ల పైబడిన సామర్థ్యం గల సుమారు 150 ప్రభుత్వ,ప్రైవేట్ రంగ విద్యుత్ కేంద్రాలలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఈ అవార్డును సాధించడం పట్ల సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్,ఈ అండ్ ఎం డైరెక్టర్ డి సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేస్తూ, సిబ్బందికి అభినందనలు తెలిపారు.సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో గంటలో ఒక మెగా వాట్ విద్యుత్ ఉత్పాదనకు గరిష్టంగా మూడు ఘనపు మీటర్ల నీటిని వినియోగించడాన్ని ప్రామాణికంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు సూచిస్తుంటారని,సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఈ ప్రమాణాన్ని దాటే నీటి వినియోగం ఉంటూ ఉంటుందని, ఎస్టిపిపి సిబ్బంది తీసుకున్న ప్రత్యేక చర్యలు, వినియోగిస్తున్న సాంకేతికత వలన ఒక గంటలో మెగావాట్ విద్యుత్ ఉత్పాదనకు నిర్దేశించిన ప్రమాణాల కన్నా తక్కువగా అనగా 2.8 ఘనపు మీటర్ల నీటిని మాత్రమే వినియోగిస్తోందని సింగరేణి యాజమాన్యం వివరించింది. దీనితో ఈ అవార్డును జాతీయస్థాయిలో ఎస్టిపిపి దక్కించుకుందని తెలిపింది.గతంలో సైతం ఈ తరహా అవార్డులను ఇదే ప్లాంటు పలుమార్లు అందుకుందని పేర్కొంది ప్రత్యేక శ్రద్ధ- ఆధునిక సాంకేతికతతో గుర్తింపు విద్యుత్ ఉత్పాదనకు అతి తక్కువ నీటిని వినియోగించుకోవడం కోసం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందని,ముఖ్యంగా హైడ్రోబిన్ సిస్టం వినియోగించడం వల్ల నీటి వినియోగం తక్కువగా ఉంటుందంది. అదేవిధంగా జీరో లిక్విడ్




డిస్చార్జి (జెడ్ఎల్డి) వ్యవస్థలను సైతం నిర్వహించడం వల్ల ప్లాంట్ లో వివిధ విభాగాల నుంచి బయటకు విడుదలవుతున్న అపరిశుభ్ర నీటిని సైతం పూర్తి స్థాయిలో శుద్ధి చేస్తూ, తిరిగి వినియోగిస్తుందని వివరించారు. ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే ఫ్లై యాష్ ను సైతం ఎప్పటికప్పుడు బయటకు రవాణా చేస్తూ ఉండటం వల్ల ఈ ప్రక్రియకు వాడాల్సిన నీటిని కూడా పొదుపు చేయగలుగుతుందని పేర్కొంది.నిరంతరాయంగా నీటి నాణ్యత, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలోనే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం బెస్ట్ వాటర్ ఎఫిషియెంట్ ప్లాంట్ గా జాతీయ అవార్డుకు ఎంపికైందని తెలిపింది. ఈ అవార్డును ఎస్టిపిపి తరుపున అధికారులు కె చంద్రలింగం,ఎల్జెవి సుబ్బారావు,ఐఆర్ఈడి మాజీ డైరెక్టర్ నుంచి అందుకున్నారు.పర్యావరణ చర్యలకు అనేక అవార్డులు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో యాజమాన్యం తీసుకుంటున్న అనేక పర్యావరణహిత చర్యలకు ఇప్పటికే పలు జాతీయస్థాయి అవార్డులను ఈ కేంద్రం అందుకుంది.నూటికి నూరు శాతం ఫ్లై యాష్ ను సద్వినియోగం చేస్తున్నందుకుగాను దక్షిణ భారత దేశ స్థాయిలో అత్యుత్తమ ప్లాంట్ గా మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ వారి ద్వారా గోవాలో గత నెలలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందుకుంది. ఈ ప్లాంట్ ప్రారంభించినప్పటి నుండి ప్రతి ఏడాది అత్యుత్తమ ఫ్లై యాష్ వినియోగం అవార్డులు అందుకుంటూ వస్తోంది.సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నూరు శాతం పర్యావరణహిత ప్లాంట్ గా రూపుదిద్దడం కోసం సుమారు 696 కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లూ గ్యాస్డి సల్ఫరైజేషన్ (ఎఫ్.డి.జి) వ్యవస్థను సైతం సంస్థ ఏర్పాటు చేయబోతుండగా త్వరలో నిర్మాణం పూర్తి కావస్తోంది.దీంతో ఇటు వంటి భారీ నిర్మాణాన్ని చేపట్టిన తొలి ప్రభుత్వ సంస్థగారాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందనుంది.

## ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమన్లు యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు యాదవ్ తెలిపారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద అందించే సిలిండర్ల సబ్సిడీని పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వలన దేశంలో 10 కోట్ల 27 లక్షల ఉజ్వల గ్యాస్ కలెక్షన్లకు సంవత్సరానికి 12 సిలిండర్ల చొప్పున ప్రతి సిలిండర్ కి 300 రూపాయల చొప్పున సబ్సిడీని కొనసాగిస్తూ సంవత్సరం పాటు నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీని వలన ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ సిలిండర్లు కేవలం 655రూపాయలకే లభిస్తాయి. ఈ పథకానికి 12 వేల కోట్లు కేటాయించడం జరిగింది . అదేవిధంగా జనరల్ కలెక్షన్ సిలిండర్లు కూడా వంద రూపాయల ధరను తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం పట్ల యావత్ మహిళా లోకం సంతోషం వ్యక్తం చేస్తున్నది .భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతుగా ఉంటామని మహిళా లోకం తెలియజేస్తుంది. మహిళా సాధికారిత, ఆర్థిక స్వలంబన కొరకుఈ నిర్ణయం తీసుకున్నారు అని ఆయన పేర్కొన్నారు.

TIMES OF VARTHA (09-03-24)f_times of varha main (13-2).qxd 3/9/2024 5:53 AM Page 3



# హైదరాబాద్ 360 డిగ్రీలు



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
కాంగ్రెస్ ప్రభుత్వమంటేనే ఫ్రెండ్లీ ప్రభుత్వమని, హైదరాబాద్ ను 360 డిగ్రీలో అభివృద్ధి చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మెట్రోను ఫేజ్–2లో అన్ని వైపులా విస్తరించడంతో పాటు హై దరాబాద్‌కు 30 కి.మీ పరిధిలో రిజర్వాయర్‌ను ఏర్పాటు చేసి తాగునీటికి డోకా లేకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో క్రెడాయ్ ప్రాపర్టీ షో –2024ను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు బ్రాండ్ ఇమేజ్ రావడం లో నిర్మాణ సంస్థలు, బిల్డర్లు ప్రముఖపాత్ర పోషించాయని ఆయన తెలిపారు. 'ధరణి' ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డార ని, ఈ వ్యవస్థ వల్ల రియల్ ఎస్టేట్ కూడా ఇబ్బంది పడిందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో చెప్పినట్లుగానే 'ధరణి'ని రద్దు చేస్తామని, రెవెన్యూ లోసుగులను తొలగించి పారదర్శకంగా ప్రజలకు అందిస్తామని ఆయన చెప్పారు. ఇందుకోసం ఇప్పటికే కమిటీ వేసిన వేసినట్లు ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ల వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సి ఉందని, పారదర్శకత కోసం సూచనలు తీసుకుంటామని ఆయన తెలిపారు. హైదరాబాద్ ఈ స్థాయిలో ఉందంటే ' ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలోని అప్పటి సిఎం వైఎస్సార్ చేపట్టిన అభివృద్ధి పనులతోనేనని, దాంతో అంతర్జాతీయంగా హైదరాబాద్ క్రేజ్ పెరగడంతో పాటు సెక్యులర్, సెఫ్టీ సిటీగా రిజిస్టర్ అయ్యిందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేసేలా సహకరించాలని బిల్డర్లు, రియల్టర్లను ఆయన కోరారు. హైదరాబాద్ పాటు పరిసర ప్రాంతాల్లో లింకు రోడ్లు, రేడియల్ రోడ్లు డెవలప్ చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

## నగరంలో రియల్‌రంగం ప్రోత్సాహకరంగా ఉంది : రాజశేఖర్ రెడ్డి

క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు వి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పోత్సాహకరంగా ఉందన్నారు. నివాస, వాణిజ్య, రిటైల్ రియల్ ఎస్టేట్‌లో నిరంతర వృద్ధిని సాధిస్తోందన్నారు. ఫిబ్రవరి లో రాష్ట్రం నమోదైన ఆస్తుల సంఖ్య పరంగా 21 శాతం పెరుగుదలను నమోదు చేసిందన్నారు. గతేడాదితో పోలిస్తే నమోదైన ఆస్తుల విలువలో 42 శాతం పెరుగుదల కనిపించిందన్నారు. రూ.25–లక్షల నుంచి రూ. 50 లక్షల ధరల శ్రేణి గృహాలకు డిమాండ్ బాగుందన్నారు. నగరం, రాష్ట్ర సుస్థిర అభివృద్ధి పట్ల స్పష్టమైన దృక్పథం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం కారణంగా రియల్ రంగానికి మరింత డిమాండ్ లభిస్తుందన్నారు. సిఎం ప్రకటించిన మెగా మాస్టర్ ప్లాన్ 2050 ద్వారా ఆయనకు ఉన్న దూరదృష్టిని చూపిస్తుంద న్నారు. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 13వ ఎడిషన్ నగరంలో ఉత్తమమైన రెరా నమోదిత ప్రాజెక్ట్‌లను ప్రదర్శించడానికి ఇదే తగిన సమయమని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాపర్టీ షో గృహ కొనుగోలుదారులకు నగరం అందించే అత్యుత్తమ ప్రాజెక్ట్‌లను అన్వేషించడానికి అసాధారణమైన అవకాశాన్ని అందిస్తుందన్నారు.

## కొనుగోలుదారులు, అమ్మకందారులకు అనువైన వాతావరణం: జైదీప్ రెడ్డి

ఎన్. జైదీప్ రెడ్డి – ప్రెసిడెంట్, ఎలెక్ట్, క్రెడాయ్ హైదరాబాద్ మాట్లాడుతూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఒక ఆశాదీపంలా నిలుస్తుందన్నారు. కొనుగోలుదారులు, అమ్మకందారులు అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఇక్కడ ఉందన్నారు. రాబోయే రెండేళ్లలో 35 నుంచి –38 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అగ్రశ్రేణి వ్యాపార పార్కులను ఆవిష్కరించే ప్రతిష్టాత్మక ప్రణాళికలతో, నగరం అద్భుతమైన విస్తరణ, ఉద్యోగ కల్పనకు సిద్ధంగా ఉందన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో యొక్క 13వ ఎడిషన్ గృహ కొనుగోలుదారులకు ఒక అసమానమైన అవకాశంగా ఉద్భవించిందన్నారు. క్రెడాయ్ సభ్యులచే ఎంపిక చేయబడిన అత్యుత్తమ రెరా –నమోదిత ప్రాజెక్ట్‌లను పరిశోధించడానికి ఇది వారికి ఏకైక వేదిక అని ఆయన తెలిపారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## డా. బీఆర్. అంబేద్కర్ అవార్డు గ్రహీత అయ్యాల సంతోష్.....



**టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:**
ఏప్రిల్ మాసంలో మన దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతులైన భారత దేశ రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్, భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డా. బాబు జగ్జీవన్ రాం, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జన్మించినందున అట్టి మహనీయుల జయంతి ఉత్సవాలను అన్ని వర్గాలు కలిసి కట్టుగా నిర్వహించాలని తలపెట్టినట్లు డా. బీఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత అయ్యాల సంతోష్ పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నందు ఆయా దళిత సంఘాల నాయకులు సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను గతంలో ఎన్నడూ చూడని విధంగా, కనీవినీ ఎరుగని విధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం ఈనెల 10వ తేది ఆదివారం రోజున మరోమారు సమావేశమై మహనీయుల జయంతి ఉత్సవాల బాన్సువాడ నియోజకవర్గ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అయన తెలియజేశారు. ఈ సమావేశానికి బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గల దళిత,బహుజన వర్గాల విద్యావేత్తలు, ఉద్యోగులు, మేధావులు, నాయకులు విచ్చేయాలని అయన కోరారు.కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాండురంగం,కాదేపురం గంగన్న, బంగారు మైసయ్య, దేశాయ్ పేట్ ప్రశాంత్, గరుగల్ల బాలరాజ్, మల్లూర్ సాయిలు, కుడుగొల్ల రమేష్, గైని సురేష్, హన్మాండ్లు, అశోక్, సాయిలు, రమేష్, మహేష్, తదితరులు, పాల్గొన్నారు.

# సోమలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్యే ,పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు



**టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:**
మహాశివరాత్రి సందర్భంగా నస్రుల్లాబాద్ మండలం దుర్కి శివారులోని సోమలింగాల దేవస్థానాన్ని శుక్రవారం దర్శించుకుని సోమలింగేశ్వర స్వామి వారికి పూజలు చేసిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి–పుష్ప దంపతులు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా జలాభిషేకం పంచామృత అభిషేకం చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. పురాతన ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది, భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసిన తన సోదరుడు పోచారం శంభు రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి తమ కుటుంబ సభ్యులు ఎల్లవేళల ముందు ఉంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, హిందూ బంధువులు, పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగుతున్న శైవ క్షేత్రాలు



**టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడబీ**
బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో గల శైవ క్షేత్రాలతో పాటు బాన్సువాడ పరిసర ప్రాంతంలోని సోమలింగేశ్వర ఆలయం, శ్రీ ఆది బసవేశ్వర ఆలయం బొర్లం, దేశాయిపేట్ హనుమాన్ ఆలయంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలు, అయ్యప్ప ఆలయంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలతో పాటు సంగమేశ్వర్ చౌరస్తాలోని సంగమేశ్వర ఆలయంలో భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మారుమోగాయి. రాత్రి 12 గంటల నుండి లింగోద్భవ పూజలతో భక్తుల రాక మొదలైంది. జలాభిషేకం, పంచామృత అభిషేకం తో పాటు త్రిదళం సమర్పించి ధూప, దీప, నైవేద్యాలు, పెట్టి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎంతో పవిత్రంగా, ఒక్కపొద్దులతో, అత్యంత భక్తి శ్రద్ధలతో, చిన్న, పెద్ద, లింగ, వర్ణ ,భేదం లేకుండా అందరూ శైవ క్షేత్రాలు దర్శించుకుని శివుని ఆశీర్వాదం కొరకు ప్రార్థించారు. సంగమేశ్వర్ చౌరస్తాలోని శివాలయాన్ని శివరాత్రి ఉత్సవ సమితి యువకులు ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో, పూలతో ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. సోమలింగేశ్వర ఆలయాన్ని పున్నర్ నిర్మాణం చేపట్టడంతో భక్తులు ఆ అందాన్ని చూసి ఆనందాన్ని, హర్షాన్ని, వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరి స్టేటస్ లో సోమ లింగేశ్వర ఆలయ అందాలే దర్శనమిస్తున్నాయి. శైలక్షేత్రాలలో భక్తులు రాత్రికి జాగరణ చేపట్టి, భజన నిర్వహించి, లింగోద్భవ పూజలు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ ప్రతినిధులు, అర్చకులు, మాతాస్వాములు, శివమాల ధరించిన భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

# బిక్కనూరులోని సిద్ధ రామేశ్వరాలయంలో భక్తుల పూజలు



**టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్**
మండలంలోని సిద్ధమేశ్వర ఆలయంలో భక్తులు పూజలు చేశారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. భక్తులతో సిద్ధ రామేశ్వరాలయం కిటకిటలాడింది.

# పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని సస్పెండ్



**టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని బారాస బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి మండల జడ్పిటిసి స్వరూప, మాజీ జెడ్పిటిసి సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ద్రోణవల్లి అశోక్, బైరాపూర్ మాజీ సర్పంచ్ అంజవ్వ లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ కిష్టాపూర్ మాజీ సర్పంచ్ బాబురావు, కృష్ణారెడ్డి, రాంబాబు, కమ్మ సత్యనారాయణ, లను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు శుక్రవారం ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. బారాస పార్టీ కి వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించిన, ఎంతటి వారైనా, శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.


# వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**టైమ్స్ ఆఫ్ వార్త – భిక్కనూర్**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రజలు మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.ప్రత్యేక పూజలు నిర్వహించారు. భిక్కనూర్ టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ వెంకటేష్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద మల్లారెడ్డి లోని శివాలయంలో పూజలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఆలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# శివరాత్రి సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ధన్పాల్



**టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**
మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా పలు శివాలయలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లింగేశ్వర గుట్ట ఆశ్రమం మల్లారం,నంది గుట్ట శివాలయం, శ్రీ రాహు కేతు ఆలయం, శ్రీ భక్త మార్కండేయ భవాని శంకర ఆలయం, ఉమామహేశ్వర ఆలయం,శంభుడి గుడి, నీలకంఠేశ్వర ఆలయం,దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధతకు,అచంచల విశ్వాసానికి, త్యాగానికి ప్రతీక ఉపవాస దీక్షలతో, జాగారాలతో సృష్టిలయ కారునిగా శివున్ని భక్తి ప్రపత్తులతో కొలుచుకునే పండుగ శివరాత్రి అన్నారు. ఆ మహాదేవుడు ఆయు రారోగ్యాలను, సుఖ సంతోషాలుగా ఉండలమని, భక్తి శ్రద్ధలతో ఆ మహా శివుని వేదు కున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్పొరేటర్స్, పంచ రెడ్డి ప్రవళిక శ్రీధర్, నీచ్చంగ్ లతా కృష్ణ, మాస్టర్ శంకర్,ఇల్లెందుల మమత ప్రభాకర్, బిజెపి నాయకులు, శివనూరి భాస్కర్, హరీష్ రెడ్డి, మఠం పవన్, బట్టి గిరి ఆనంద్, చింతకాయ రాజేందర్,పవన్ ముందాడ, పుట్టా వీరేందర్, బట్టు వెంకటేష్,మారవార్ కృష్ణ,సాయినాథ్, రంజిత్, సాయిరాం, వెంకటరమణ, గుండా సతీష్, మురళి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఏ. ఎస్. ఆర్. ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**
ఏ ఎస్. ఆర్. ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ భునేకర్ ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ భునేకర్ ప్రకాష్ మాట్లాడుతూప్రపంచవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హింస, ఆసమానత్వం, స్వేచ్ఛ దుర్వినియోగం వంటి సమస్యల పైన దృష్టి పెట్టి,మహిళల అభివృద్ధికిపై వివిధ మార్గాలనుచూపించి,మహిళల ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగ వంటి విషయాలపై అవగాహన కలిగించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడే మహిళలు మగవారితో సమానంగా అన్ని రంగాలలో ముందుంటారన్నారు. అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ,వినోద,డ్వాక్రా సంఘాల అధ్యక్షురాలు అనిత,ఆశ వర్కర్ సునీత లకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఆర్.ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్,మాజీ సర్పంచ్ సాయగౌడ్,పిట్ల హన్మాండ్లు,గటాడి రాధాకృష్ణ,తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్,జ్ఞానేశ్వర్ గౌడ్,నందు పాల్గొన్నారు.

# తీర్థాల సంగమేశ్వరుడు, కూసుమంచి గణపేశ్వరాలయాలను సందర్శించిన దయాకర్ రెడ్డి దంపతులు



## నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు.

**టైమ్స్ ఆఫ్ వార్త – ఖమ్మం**
ఖమ్మంరూరల్ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గంలోని పలు శైవక్షేత్రాలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలోని సంగమేశ్వరుని ఆలయం, కూసుమంచిలోని గణపేశ్వరాలయం, జక్కేపల్లిలోని బాల కోటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కూసుమంచిలో శివలింగానికి పాలాభిషేకం చేసి, భక్తుల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి.. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరుడిని మొక్కుకున్నారు. మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఆలయాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేయించారని దయాకర్ రెడ్డి తెలిపారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టారని అన్నారు. జాతరల్లో లోటుపాట్లు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమీక్షిస్తున్నారని వివరించారు. భక్తులంతా సంతోషంగా స్వామివారిని దర్శించుకుని, సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 09-03-2024
4

## బాన్సువాడలో ఘనంగా ద్విశత గాయత్రి మహా మంత్ర పారాయణ యజ్ఞ మహోత్సవ వేడుక

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఆర్య సమాజ్ వారి ఆధ్వర్యంలో మహర్షి దయానంద సరస్వతి 200 జయంతి ఉత్సవాలు, ఋషి బోధోత్సవం, మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం నాడు బాన్సువాడ ఆర్య సమాజ్ ఆవరణలో ద్వి శత గాయత్రి మంత్ర పారాయణ యజ్ఞ మహోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. 51 మంది దంపతులు యజ్ఞ మహోత్సవంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్య సమాజ్ అధ్యక్షుడు గంప నరేష్ కుమార్ గుప్త తో పాటు కార్యవర్గం ప్రతినిధులు హిందూ బంధువులు, యజ్ఞ బ్రహ్మ ఆచార్య వేదమిత్ర వేదార్తి తో పాటు మాతాస్వాములు, తదితరులు, పాల్గొన్నారు.

## దివ్యాంగుల వివరాల సేకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



మండల కేంద్రంలో దివ్యాంగుల వివరాలను సేకరించారు. సోషల్ ఆడిటర్ సాయికుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఇంటికి వెళ్లి వారి వివరాలను సేకరించారు. భిక్కనూరులోని దివ్యాంగుల పాఠశాల గురించి వారికి అవగాహన కల్పించారు. పాఠశాల ద్వారా దివ్యాంగులకు అందుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం శ్రీనివాస్ అన్నారు.

## జోనల్ కోఆర్డినేటర్‌గా మద్ది చంద్రకాంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పంచాయతీ రాజ్ జోనల్ కోఆర్డినేటర్ గా మద్ది చంద్రకాంత్ రెడ్డి ఎంపికయ్యారు. మండలంలోని రామేశ్వరం పల్లి గ్రామానికి చెందిన చంద్రకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను ఏఐసీసీ పరిగణలోకి తీసుకుంది. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ఆయన జోనల్ కోఆర్డినేటర్‌గా నియమించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమకు అప్పగించిన పదవికి తగిన న్యాయం చేస్తానని చెప్పారు.

## మహిళలు తలుచుకుంటే సమాజాన్ని మరుస్తారు

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మహిళలు తలుచుకుంటే సమాజాన్ని మార్చగలిగే సత్తా ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. స్త్రీ లేకుంటే ప్రపంచం లేదు, స్త్రీ లేకుంటే సృష్టి లేదని పాటల రూపంలో, మాటల రూపంలో అనేక విషయాలు చెప్పడం జరిగిందని, మీ పట్టుదల చూసుకుంటే, మాడల్ కాలని చేసే సత్తా మీలో ఉందని అన్నారు. శుక్రవారం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మారుతి నగర్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ..అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక్క రోజు మహిళలకు గౌరవం ఇవ్వకుండా యేడాదిలో 365 రోజులు గౌరవిస్తే మహిళలపై గౌరవం పెరిగి అత్యాచారాలు, మహిళల పై అన్యాయాలు తగ్గుతాయని అన్నారు. ప్రధాని మోడీ మహిళలకు గౌరవం ఇస్తూ సుకన్యా సంవృద్ధి యోజనా కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. అంతే కాకుండా ముస్లీం మహిళపై త్రిపుల్ తలాక్ పేరుతో జరుగుతున్న అన్యాయాన్నికి గురయ్యారని, త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి వారికి గౌరవాన్ని కల్పించారన్నారు. సమాజంలో నీచమైన రాజకీయ నాయకులు కొందరు మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారని, ఇటువంటి ఘటన వారం రోజుల క్రితం పక్క జిల్లా నిర్మల్‌లో జరిగిందన్నారు. ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని, గొప్ప గొప్పమహిళలు అనేక రంగాలలో ఉన్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో మార్పు తీసుకురావాలని, రాజకీయ పరంగా, వ్యాపార పరంగా ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని పిలుపు నిచ్చారు. అనంతరం మహిళలను సన్మానించారు.

## నియామకాల్లో మహిళల రిజర్వేషన్లను హరించే జీవో 3ను తక్షణమే రద్దు చేయాలి

**ఓటుకు నోటు కేసు మీద ఉన్న శ్రద్ధ ఆడపిల్లల ఉద్యోగాల కేసు మీద పెట్టలేదు**

**జీఓ 3 పై త్వరలో గవర్నర్ ను కలుస్తాం**

**జీఓ తో మహిళలకు తీరని నష్టం**

**ఇప్పటి వరకు జరిపిన నియామకాల్లో ఎంత మంది మహిళలకు ఉద్యోగాలు లభించాయి అన్నదానిపై వైట్ పేపర్ విడుదల చేయాలి**

**జీవో 3 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు తీవ్ర నష్టం**

**సోనియా, ప్రియాంకా గాంధీలేమో పార్లమెంటుకు వెళ్లాలి, కానీ తెలంగాణ మహిళలకు ఉద్యోగాలు లేక వంటింటికి పరిమితం కావాలా..?**

**ముఖ్యమంత్రికి ప్రజా వాణి వినిపించదు, కేవలం ఢిల్లీ వాణి మాత్రమే వినిపిస్తుంది**

**ఇందిరా పార్కు వద్ద ధర్నాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓటుకు నోటు కేసు మీద ఉన్న శ్రద్ధ ఆడపిల్లల ఉద్యోగాలపై లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. నియామకాల్లో మహిళల రిజర్వేషన్లను హరించే జీవో 3ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు జరిపిన నియామకాల్లో ఎంత మంది మహిళలకు ఉద్యోగాలు లభించాయి అన్నదానిపై వైట్ పేపర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో 3 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఈ అంశంపై త్వరలో గవర్నర్ ను కలవబోతున్నట్లు ప్రకటించారు. జీవో 3కు వ్యతిరేకంగా భారత జాగృతి ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... సాధారణంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఉత్సవాలు చేసుకుంటారని, కానీ ఈ సారి తెలంగాణలో పరిస్థితి వేరుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు కూడా ధర్నా చేయాల్సిన దౌర్భాగ్య స్థితిని ప్రభుత్వం కల్పించిందని మండిపడ్డారు. 1996లో తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఇంకా పెంచుకున్నామని, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీసు నియామకాల్లో కూడా రిజర్వేషన్లను కల్పించిందని, మార్కెట్ కమిటీ పదవుల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్ దే అని స్పష్టం చేశారు. కేసీఆర్ తీసుకున్న చర్యల వల్ల యూనివర్సిటీల్లో మహిళల సంఖ్య పెరిగిందని, మహిళలకు హాస్టళ్ల సంఖ్యను కూడా పెంచారని చెప్పారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని చెప్పారు. కేసీఆర్ హయాంలో లక్షా 66 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తే 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించామని వివరించారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరాల నుంచి ఉన్న హక్కులను కొల్లగొట్టిందని ధ్వజమెత్తారు. నియామకాల్లో హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేయాలని సుప్రీం కోర్టు 2022లో తీర్పు ఇచ్చిందని, దాన్ని అమలు చేయాలని తెలంగాణ హైకోర్టు కూడా చెప్పిందని, కానీ ఆ తీర్పు అమలు చేస్తే ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది కాబట్టి అమలు చేయబోమని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ తేల్చిచెప్పారని వివరించారు. హైకోర్టులో పెండింగ్ లో ఉన్న కేసును రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉపసంహరించుకుందని పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతో మరణించిన ఆడపిల్లల ఉదంతాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వాడుకుందన్నారు. విద్యార్థులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఇప్పుడు అన్యాయం చేస్తున్నదని వ్యాఖ్యానించారు. 33 శాతం రిజర్వేషన్లను హరిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో 3ను జారీ చేసిందని గుర్తు చేశారు. గురుకులాల నియామకాల్లో జీవో 3ను అమలు చేయడం వల్ల మహిళలకు కేవలం 12 శాతం మాత్రమే రిజర్వేషన్లు లభించాయని స్పష్టం చేశారు. జీవో 3 వల్ల నష్టం జరుగుతోందనడానికి ఇదే నిదర్శనమని తెలిపారు. ఇక ముందు వచ్చే నోటిఫికేషన్లలో కూడా పరిస్థితి ఇలానే ఉండబోతుందని అన్నారు. కాబట్టి జీవో 3ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవోను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని, ముఖ్యమంత్రిని నిద్ర పోనివ్వబోమని తేల్చిచెప్పారు. గురుకులా నియామకాల్లో వికలాంగులకు ఇవ్వాల్సిన 4 శాతం రిజర్వేషన్లు కూడా ఇవ్వలేదని లేవనెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి అని, ఆ కేసులో హైకోర్టులో ఓడిపోతె సుప్రీం కోర్టుకు పోతాడని, అక్కడ వ్యతిరేకంగా వస్తే రివ్యూ పిటిషన్ వేస్తాడు కానీ ఆడపిల్లల కేసు విషయంలో మాత్రం ఎవరినీ సంప్రదించలేదన్నారు. ఓటుకు నోటు కేసు మీద ఉన్న శ్రద్ధ ఆడపిల్లల ఉద్యోగాల విషయంలో ఎందుకు లేదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నియామకాల్లో మహిళల రిజర్వేషన్ల కోసం హైకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని, అవసరమైతే సుప్రీం కోర్టుకు కూడా వెళ్లాలని డిమాండ్ చేశారు.మహిళలకు రూ. 500కే సిలిండర్ ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పిందని, అంటే మహిళలకు ఉద్యోగాలను ఎగరగొట్టి వంటింట్లో కూర్చోబెట్టాలని ఉద్దేశించే కాంగ్రెస్ ఆ హామీ ఇచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రగతి నిరోధక మహిళా వ్యతిరేకిగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వంలో పారదర్శకం లేదని, ముఖ్యమంత్రి ప్రజలను కలవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రికి ప్రజా వాణి వినిపించదని, కేవలం ఢిల్లీ వాణి మాత్రమే వినిపిస్తుందని చెప్పారు. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ మాత్రం పార్లమెంటుకు వెళ్లాలి కానీ తెలంగాణ మహిళలు మాత్రం వంటింటికి పరిమితం కావాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జీతాలు రావడం లేదని ఆశా, అంగన్వాడీ వర్కర్లు, 108 వర్కర్లు చెబుతున్నారని ప్రస్తావించారు. కాళేశ్వరంలో నిండుకుండలా నీళ్లు ఉన్నా కూడా ఆ నీళ్లను పొలాలకు మలిపే తెలివిలేని ప్రభుత్వం ఉండడం మన దౌర్భాగ్యమని అన్నారు. రైతు బంధు నిధులను పంపిణీ చేయడం లేదని, 100 రోజుల తర్వాత ప్రతీ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. బీసీ కులగణన కోసం తూతూమంత్రంగా తీర్మానం ఆమోదించారని పేర్కొన్నారు. ఆడబిడ్డలుగా పుట్టినవాళ్లకు అంబేద్కర్ హక్కలు ఇచ్చారని కొనియాడారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకొని పూటకో మాట మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదు.. గుడ్డి గుర్రంలా కనిపిస్తున్నరన్నారు. కేసీఆర్ ను ఆడిపోసుకోవడం మానేసి ఆడబిడ్డలకు అన్యాయం చేసే జీవో3ను వెనక్కి తీసుకోవాలని ధర్నా చౌక్ వేదికగా డిమాండ్ చేస్తున్నానన్నారు. ఎవరైనా ధర్నాలు చేసుకోవచ్చునని చెప్పి మూడు రోజులు నాన్చి ఆలస్యంగా పర్మిషన్ ఇచ్చారన్నారు. ఇదేనా ప్రజా పాలన అంటే..? ధర్నాకు హాజరయ్యేందుకు వస్తున్న ఆడబిడ్డలను అరెస్ట్ చేస్తే సమస్య పరిష్కారం కాదని గుర్తుంచుకోండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్, జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు దేవి ప్రసాద్, రాజీవ్ సాగర్, గజ్జల నగేష్, తాడురి శ్రీనివాస్, అనిల్ కుర్మాచలం, గెల్లు శ్రీనివాస్, టీయస్పీఎస్సి మాజీ సభ్యురాలు సుమిత్ర తనోబా, రాష్ట్ర నాయకులు ముఠా జై సింహా, యు పి ఎఫ్ కన్వీనర్ గట్టు రామచంద్రరావు, కో కన్వీనర్ రాజారాం యాదవ్, కోలా శ్రీనివాస్, ఆర్వి మహేందర్, బొల్లా శివ శంకర్, ఎల్చల దత్తాత్రేయ, భారత్ జాగృతి జెనరల్ సెక్రెటరీ నవీన్ ఆచారి, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి మంచాల, స్టేట్ సెక్రెటరీ అనంతుల ప్రశాంత్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నరేందర్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల సంఘం 50 వసంతాల సభలను విజయవంతం చేయండి

**పోస్టర్లు విడుదల చేసిన పౌర హక్కుల సంఘం నాయకులు**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పౌర హక్కుల సంఘం 50 వసంతాల సభలను విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 9, 10వ తేదీలలో హైదరాబాదు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఈ సభలకు సంబంధించిన పోస్టర్స్ పౌర హక్కుల నేతలు కొంగర శ్రీనివాస్ రావు, అల్గోట్ రవీందర్, భీక్ సింగ్, జెలందర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అల్గోట్ రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ శ్రీకాకుళ రైతాంగ పోరాటాలపై అప్పటి ప్రభుత్వం చేస్తున్న రాజ్యహింసకుహొవ్యతిరేకంగా, రాజ్యాంగం ప్రజలకు కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ, జీవించే హక్కుల రక్షణ కోసం పౌర హక్కుల సంఘం 1973 సంవత్సరంలో ఏర్పడిందన్నారు. ప్రభుత్వాలు చట్టబద్ధ పాలన చేయాలని, హక్కుల ఉద్యమాన్ని మరింత విస్తృతపరచుకొని సమాజంలోని వివిధ ఆధిపత్య వ్యవస్థలు చేస్తున్న హక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా పోరాడుతుందని అన్నారు. కుల వివక్షతకు, అణచివేతకు గురవుతున్న ప్రజల హక్కుల పరిరక్షణ కోసం, పురుషాదిపత్యానికి బలవుతున్న మహిళల హక్కుల కోసం, కార్మికుల హక్కుల కోసం, అభివృద్ధి పేరుతో జరుగుతున్న పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా, గిరిజన, ఆదివాసి రైతాంగ ఉద్యమాలపై జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా, వివిధ రకాల ప్రాజెక్టులలో నిర్వాసితులైన ప్రజల పక్షాన పౌర హక్కుల సంఘం గత ఐదు దశాబ్దాలుగా తన పోరాటం చేస్తుందని అన్నారు. 2014 నుంచి బిజెపి ప్రభుత్వం దేశంలో మత విద్వేషాలు రెచ్చకొడుతూ ప్రజలలో మత ప్రాదికన చీలికలు తెచ్చి మెజారిటీ ఓట్లు దండుకోవడానికి ప్రయత్నాలు చేసుకుందని అన్నారు. హక్కుల ఉల్లంఘనలను ప్రశ్నిస్తున్న గొంతులను అణచివేయడానికి ఉపా చట్టాన్ని ప్రయోగించి మేధావుల్ని, హక్కుల కార్యకర్తలని, జర్నలిస్టులని, న్యాయవాదులను, రచయితలను, కళాకారులను ఎల్ల తరబడి జైల్లో నిర్బంధిస్తుందని చెప్పారు. పౌర, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ ప్రస్థానంలో పౌర హక్కుల సంఘం 50 వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగే సభలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు..

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు...**

**శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు...**

**శ్రీ ఏకచక్రేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తజనం...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో మహా శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజాము నుండి శ్రీ ఏక చక్రవేశ్వర ఆలయంలో భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ మహారాజ్ వేద మంత్రోచ్చారాణాల నడుమ స్వామి వారికి అభిషేకాలు, బిల్వర్చానాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి తో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలోని గోశాలను సందర్శించి గో సేవ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ, గోశాల ప్రతినిధులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్, ఏసీపీ శ్రీనివాస్, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, నాయకులు దాము, ఉత్సవ కమిటీ, గోశాల ప్రతినిధులు కర్నె హన్మంత్ రావు, నేపాల్ సింగ్, వినోద్ పట్వారీ, ఆలయ ఈవో రవీందర్ గుప్తా తదితరులు ఉన్నారు.

## నేడు పలు సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సబ్ స్టేషన్లలో నెలవారి మరమ్మత్తుల కొరకు గాను నేడు రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో 2గంటలు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు.రెంజల్, దండిగుట్ట, నీల,తాడ్ బిలోలి సబ్ స్టేషన్లలో, ఎడపల్లి, ఏఆర్పీ, మంగల్పాహాడ్, ఠాణాకలాన్, పెగడపల్లి, కల్దుర్కి,చిన్న మావంది సబ్ స్టేషన్లలో నేడు సాయంత్రం 4నుండి6 గంటల వరకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగ దారులు,పరిశ్రమ యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
09-03-2024


# విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**తనవంతుగా 25 కంప్యూటర్లను సమకూరుస్తా**

**బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి**

**కంజరలో జరిగిన ప్రారంభోత్సవంలో**

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**

**రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలను వర్చువల్ గా ప్రారంభించిన సీ.ఎం రేవంత్ రెడ్డి**

**పాల్గొన్న జెడ్పి చైర్మన్, కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్న విద్యారంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపరుస్తూ బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లాలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం వర్చువల్ గా ప్రారంభోత్సవాలు చేశారు. బోధన్ నియోజకవర్గంలోని రెంజల్ మండలం సాటాపూర్ సమీపం లో నిర్మించిన మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల స్కూల్, కళాశాల భవనాన్ని, నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ పరిధిలోని మోపాల్ మండలం కంజర్ లో నిర్మాణం పూర్తి చేసుకున్న మహాత్మా జ్యోతిబాపులే బీ.సీ. సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు ప్రారంభోత్సవాలు చేశారు. సాటాపూర్ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొనగా, కంజర్ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పాల్గొన్నారు. జెడ్పి చైర్మన్, కలెక్టర్, ఎమ్మెల్యేలు భవన సముదాయంలోని వివిధ విభాగాలను లాంఛనంగా ప్రాంరంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ., మహిళా దినోత్సవం రోజున మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల కళాశాల/ పాఠశాల భవనాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారా విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలన్నీ సొంత భవనాల్లో కొనసాగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా కృషి చేస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 80 రోజుల వ్యవధిలోనే సుమారు 30 నుంచి 35 వేల వరకు ఉద్యోగాలు భర్తీ చేశారని, అందులో అధ్యాపకుల నియామకాలు సైతం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకునేలా వారికి నాణ్యమైన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు. విద్యార్థులు కూడా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలతో చక్కగా చదువు కుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలకు తన నియోజకవర్గ నిధుల నుంచి 25 కంప్యూటర్లను సమకూరుస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు దోహదపడే పుస్తకాలను సైతం అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని వసతులతో నూతనంగా అందుబాటులోకి వచ్చిన భవన సముదాయంతో విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా బోధన జరపాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజాగౌడ్, జెడ్పి వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఆర్.సీ.ఓ బషీర్, వహీద్, మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్షియా, వహీద్ తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ, పురుష సమానత్వం కోసం పోరాడుదాం

**యూనివర్సిటీలో మహిళా వర్కర్స్ కు పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో సన్మానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ గర్ల్స్ హాస్టల్లో పిడిఎస్యు ఆధ్వర్యంలో వంట చేసే మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కార్యదర్శి జయంతి మాట్లాడుతూ మహిళలు కుటుంబ పోషణ కోసం ఇంట్లో, బయట ఎంతో కష్టపడుతున్నారని, పనిచేసే చోట ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని, చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారాని,పనికి సమానంగా మహిళలకు వేతనాలు ఇవ్వాలని, యూనివర్సిటీలో పనిచేసే మహిళలను రెగ్యులర్ చేయాలని, సమాజంలో మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ సభ్యులు నవ్య, అనూష, బిందు, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ వద్ద గల అతి ప్రాచీన శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర ఆలయంలో భక్తుల కోసం సాబుదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్షుడు అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జుగల్ జాజు తన ఉదారతను చాటుతూ భక్తులకు ప్రసాద దాతగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రావులపల్లి జగదీశ్వరరావు, వి. శ్రీనివాసరావు రాజ్కుమార్ సుబేదార్, కట్కం శ్రీనివాస్, బెజగం అశోక్, వసంతకుమారి, అనుపమ సుబేదార్, మాదురి తదితరులు పాల్గొన్నారు.

# నీరు లేక నారు ఎండి పాయే

**పంట పొలం పసుల పాలయే**



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె నీరు లేక నారు ఎండిపోయే పంట పొలం పశువుల పాలాయే శుక్రవారం మండల పరిధిలోని బుర్క చర్ల గ్రామం లో జరిగిన ఘటన రైతుల కంట కన్నీరు పెట్టిస్తుంది రైతులు ఉన్న కాస్త భూమిలో వరి పంట ను సాగు చేస్తే సాగుకు సరిపడ నీరు లేక పోవడం తో దిక్కు తోచక పొట్టకు వచ్చిన వరి పొలం కండ్ల ముందే ఎండి పోవడం తో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు గతం లో వర్షాలు పడటం తో నీటికి కొరత లేకుండా సాగు కు సరి పడ నీరు లభించిందని తెలిపారు గోదావరి జలాలు రావడం తో పాటు శ్రీశైలం నీరు కూడా మండలం లోని ప్రతి గ్రామానికి ప్రతి చివరి భూమికి నీళ్ళు అందినట్లు పలువురు రైతులు చెప్పారు వేసిన కొద్దో గొప్పో వరికి నీరు అందక బోర్లు బావుల క్రింద వేసిన వరి పంట చేతికి అందకుండా పోతుందని వాపోతు తెలిపారు మార్చి మొదటి వారంలో ఎండల తీవ్రత పెరిగి భూగర్బ జాలలు అడుగంటి పోవడం తో రాను రాను త్రాగునీటి కి కట కట అయ్యే ప్రమాదం పొంచి ఉందని పలు గ్రామాల ప్రజలు చర్చించు కొంటున్నారు వచ్చే ఏప్రిల్ మే నెలలో ఎండలు మండి మరింత గా నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సిన పరిస్థితి దపురిస్తుందని ఆందోళన చెందుతున్నారు ఈ పరిస్థితులను చక్క దిద్దే చర్యలు ప్రభుత్వ అధికారులు చేపట్టాలని పంటలు ఎండిపోయిన రైతులకు పంటలను కాపాడేందుకు తక్షణ సహాయం చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు

# ఈతవనంలో బయటపడ్డ నంది,లింగం విగ్రహాలు..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

శివరాత్రి పర్వదినాన లింగం,నంది విగ్రహాలు బయటపడ్డ ఘటన ఎడపల్లి మండలంలోని జానకంపెట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది.గ్రామ శివారులోని అశోక్ సాగర్ వద్ద గల ఈతవనంలో రోజువారీ విధి లో భాగంగా లక్ష్మీనారాయణ గౌడ్ అనే గీతకార్మికుడు చెట్లు గీసేందుకు వెళ్లగా నందీశ్వరుని ఊపురం కనబడడంతో అక్కడ శుభ్రం చేసాడు దీంతో అక్కడే నందీశ్వరుడు,లింగం విగ్రహాలు బయల్పడ్డాయి.ఈసమాచారాన్ని గ్రామస్తులకు తెలపడంతో ఈవింతను చూసేందుకు గ్రామస్తులు పెద్దఎత్తున వెళ్లారు.అనంతరం ఆవిగ్రహాలకు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టారు.గీతకార్మికుడు చెట్లు గీత గీసేందుకు ప్రతినిధ్యం అక్కడికి వెళ్లినా కనబడని విగ్రహాలు శివరాత్రి రోజున బయటపడటంతో గ్రామస్తులు ఆశ్చర్యాని లోనవుతున్నారు.

# అంజనీపుత్ర రియల్ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



అంజనీపుత్ర రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని జైపూర్ మండలం వేలాల గట్టుమల్లన్న జాతరలో దైవ దర్శనానికి వచ్చే భక్తులకు శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి అంజనీ పుత్ర చైర్మెన్ గుర్రాల శ్రీధర్,ఎండి పిల్లి రవి లు ముఖ్య అతిథులుగా హాజరై సుమారు 5 వేలకు పైగా భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహా శివరాత్రి పర్వదిరాన్ని పురస్కరించుకొని ఆ మహా శివుని కరుణా కటాక్షం ప్రతి ఒక్కరికీ లభించి,అందరికీ మంచి జరగాలని,రైతులు పాడిపంటలు కలిగి సుఖ సంతోషాలతో విలసిల్లాలని భగవంతుని ప్రార్థించారు.అనంతరం వేలాల గట్టు మల్లన్న స్వామిని దర్శించుకుని శివ లింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర ఎగ్జిక్యూటవ్ డైరెక్టర్ లు కిషన్ ,సంతోష్, డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే దైవం గట్టు మల్లన్న

**వేలాల జాతరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం**

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

**కుటుంబ సమేతంగా పూజలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



స్థానిక ప్రజల ఆరాధ్య దేవంగా కొలిచే గట్టు మల్లన్న కోరిన కోరికలు తీర్చే దైవమని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆయన సతీమణి సరోజ, కుమారుడు వంశీ కృష్ణ లతో కలిసి కుటుంబ సమేతంగా జిల్లాలోని జైపూర్ మండలం వేలాల గ్రామంలోని గట్టు మల్లన్న ను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వివేక్ తన నిలువెత్తు తులాభారం మొక్కును స్వామి వారికి సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఎమ్మెల్యే వివేక వెంకటస్వామికి తీర్థ ప్రసాదులు అందజేసి,శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వేలాల జాతరకు చుట్టూ పక్కల ప్రాంతాల నుండి సుమారు మూడు నుంచి నాలుగు లక్షల మంది వచ్చి దర్శించుకుని,మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి విశాఖ ట్రస్ట్ సేవలు అందిస్తుందని, ఇప్పటికే వేలాలలో చాలా చోట్ల బోర్లు వేశామని తెలిపారు. ఇక్కడి ప్రాంత ప్రజల అభీష్టం మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి, తప్పక రోడ్లు వేస్తామని, అదేవిధంగా మంచి నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తానన్నారు.అనంతరం చెన్నూరు మండలంలోని కత్తెరశాల గ్రామంలో కత్తెరశాల మల్లికార్జున స్వామి కళ్యాణం లో ఆయన కుటుంబ సమేతంగా పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కూడలిలో మహా శివరాత్రి



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె శుక్రవారం మండల పరిధిలోని కూడలి గ్రామం లో కూడలి సంగమేశ్వర దేవాలయం లో ధర్మ కర్త కుక్కునూరు రోహిత్ అధ్వర్యంలో నాలుగు రోజుల పాటు జరిగే జాతర మహోత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా ఖమ్మం ఉమ్మడి నల్లగొండ జిల్లా లకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు తీర్చుకుంటారనీ పాల కాయలు కొట్టి దేవ దేవునికి నై వేద్యం సమర్పించి చిన్నలు పెద్దలు ఉప వాస దీక్షలు చేసిన ప్రతి ఒక్కరూ దేవాలయం వద్ద జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించటం జరుగుతుందని ఆలయ అర్చకులు ధర్మ కర్త లు తెలిపారు ఈ కార్యక్రమం లో వేదం హారి ప్రసాద్ వివిధ గ్రామాల ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
09-03-2024
6

# మత్తుకు యువత బానిస కావద్దు

**గంజాయి మహమ్మారిని తరిమేద్దాం**
**గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు**
**కల్తీ కల్లు తయారుచేస్తే కఠిన చర్యలు తప్పవు**
**అక్రమ మద్యం నియంత్రణకు గట్టిగా సరిహద్దు నిఘా**
**ఆర్మూర్ ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



యువత మత్తు పదార్థాలకు గంజాయి మహమ్మారికి బానిస కావొద్దని ఎక్సైజ్ శాఖ సీఐ స్టీవెన్ సన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటి సమాజాన్ని పట్టిపీ డిస్తున్న మహమ్మారి గంజాయి అని గంజాయి నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొంటూ పట్టణాల్లో, పల్లెల్లో పాకిన గంజాయి మహమ్మారి నియంత్రణ ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు. గంజాయి సేవించినట్టు, విక్రయించినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయిని సమాజం నుంచి తరిమి వేసేందుకు ఎక్సైజ్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను యువతకు దరిచేరకుండా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి నిఘాలు ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

**కల్తీ కల్లు తయారుచేస్తే కఠిన చర్యలు...**

గ్రామాల్లో, పట్టణాల్లో కల్తీకల్లు తయారీ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎక్సైజ్ సీఐ తెలిపారు. కల్తీ కల్లు తయారీ దారులు ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని ఆయన హితవు పలికారు. లైసెన్స్ లేని కల్లుకు కార్మికులు లైసెన్స్ లో పొందా లని సూచిస్తూ సహజసిద్ధమైన కల్లు ప్రజలకు అందించాలని ఆయన అన్నారు. మందు కలిపిన కల్లు వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**అక్రమ మద్యం రవాణాపై గట్టిగా సరిహద్దు నిఘా..**

అక్రమంగా జిల్లాలోకి వచ్చే మద్యం రవాణాపై గట్టిగా ఏర్పాటు చేశామని అన్నారు. పక్క రాష్ట్రాల నుంచి మద్యం రవాణా జరగకుండా చెక్ పోస్టు సరిహద్దులలో నిఘాని పెంచి ఎప్పటికప్పుడే కేసులు నమోదు చేసి చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. గత 70 రోజుల్లో పరిధిలో కల్తీ కల్లు మద్యం రవాణా తదితర విషయాల్లో 25 కేసులను నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్ పేర్కొన్నారు.


**ఇప్పటివరకు 27 కేసులు నమోదు..**

గత జనవరి నుంచి ఈ నెల వరకు 3 కల్తీకల్లు కేసులు, 13 తాడి షాంపుల్లు నమోదు చేసి సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని అన్నారు. అలాగే 8సారా, అక్రమ మద్యం ఒక కేసు, కల్లు దుకాణాలపై 3కేసులు, కల్లు నమూనాల కేసులు13 అక్రమమద్యం ఒక కేసు మొత్తంగా 27 కేసులు నమోదు చేశామని అన్నారు. 80 లీటర్ల వాష్ ఐ డి ని ధ్వంసం చేశామని, 80కిలోల బెల్లం పట్టుకొని కేసులు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా 270 గ్రాముల గంజాయిని పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి ఒక బైకును స్వాధీనం చేస్తున్నామని ఆయన వివరించారు.

**325 మందిని బైండోవర్..**

కల్తీ కల్లు, గంజాయి అక్రమ మద్యం రవాణా, పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న 325 మందిని బైండ్ ఓవర్ చేసామని పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వ్యక్తులను రెండు లక్షల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. రెండేళ్ల వరకు ఎలాంటి కేసులు పాల్గొనవద్దని గట్టిగా హెచ్చరికలు జారీ చేశామని ఆయన అన్నారు. గంజాయి కల్తీకల్లు అక్రమ మద్యం రవాణా పై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే గంజాయిని అక్రమమద్యాన్ని నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## ఆటోను ఢీకొన్న లారీ ఒకరి మృతి ముగ్గురికి తీవ్ర గాయాలు



టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

కామారెడ్డి జిల్లా లోని మద్నూర్ మండలంలోని సోనాల గేటు వద్ద ఘోర ప్రమాదం చోటు చేసుకుంది అతివేగంగా వస్తున్న లారీ ఆటోను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణం చేస్తున్న వ్యక్తులలో ఒకరు ఘటన స్థలంలో మరణించగా మిగతా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన వ్యక్తులలో లింబూర్ గ్రామానికి చెందిన చందు 20గా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మద్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బసవపురంలో శివ కళ్యాణానికి ఏర్పాట్లు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని బసవపురం గ్రామంలో శివరాత్రి సందర్భంగా జరగబోయే శివ కళ్యాణానికి భారీగా ఏర్పాట్లు చేసినారు .జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, గ్రామస్తులు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేరేడ శివాలయంలో పూజలు నిర్వహించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం నేరేడ శివాలయంలో పూజలు నిర్వహించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు. అనంతరం నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం దంపతులు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎడపల్లి మండలంలోని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఉదయం నుండే ఆలయాలకు భక్తుల తాకిడి మొదలైంది. భక్తులు శివ లింగానికి పంచామృ తాలతో అభిషేకాలు నిర్వహించి, భస్మము,పూలమాలలతో అలంకరించారు. శివలింగాలకు పండ్లతో నైవేద్యాలు సమర్పించారు. శివునికి ఇష్టమైన బిల్వ పత్రాలతో, గోవుపూలతో శివలింగాన్ని అలంకరించి ఆరాధించారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి శివ నామాన్ని స్మరిస్తూ శివారాదనలో లీనమయ్యారు. కుర్నపల్లి గ్రామంలో ఉమమహేశ్వరాలయంలో శివరాత్రి నుండి వారం రోజుల పాటు ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఈమేరకు శుక్రవారం రాత్రి చిన్న రథాన్ని గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. ఉత్సవాలు ప్రారంభం కావడంతో వారం రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. అలాగే కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మండల కేంద్రంలోని ఆదేశ లింగమాల యంలో, ఒడ్డాపల్లి, ఠాణాకలాన్, జానకంపేట్ శ్రీలక్ష్మినరసింహ స్వామి ఆలయం వద్ద గల శివాలయాల్లో భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే పురుషులు, మహిళలు ఉపవాస దీక్షలతో శివుణ్ణి ధ్యానిస్తూ జాగరణ చేశారు.

## చేపల వేటకు వెళ్లి జాలరి మృత్యువాత..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



చెరువులో చేపల వేటకు వెళ్లిన ఓజాలరి గల్లంతై మృత్యువాత పడిన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి..ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన రెంజర్ల లింగయ్య(35)అనే జాలరి గురువారం రాత్రి ఎడపల్లి పెద్ద చెరువులో చేపల వేటకు దిగి నీటిలో మునిగి మృత్యువాత పడ్డాడు. శుక్రవారం ఉదయం మృతదేహం చెరువులో తేలింది. భార్య సౌజన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త -సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామ శివారులో ఉబిక్కేరు వాగు నుండి తిరుమలగిరి మండలమునకు అక్రమంగా, ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను, తాటిపాముల గ్రామ శివారు నంధు పట్టు బడి చేసి దాని ఓనరు ననుబాల యాదగిరి తండ్రి లింగయ్య మరియు డ్రైవరు ననుబాల హరీ ష్ లపై కేసు నమోదు చేయనైనది. వి,వెంకన్న హెచ్ సి 2170 పోలీసు స్టేషన్ తిరుమలగిరిహొఅక్రమంగా ఇసుక తరలిస్తే,సహించేది లేదని తిరుమలగిరి ఎస్సై హెచ్చరించారు.

## డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన చేసిన యంపిపి ఆశ శ్రీకాంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె శుక్ర వారం మండల పరిధిలోని తుమ్మ గూడెం గ్రామంలో డ్రైనేజీ సైడ్ కాలువలకు ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి లు శంకుస్థాపన చేశారు. నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎస్డిఎఫ్ నిధుల నుండి మంజూరు చేసిన డ్రైనేజీ కాలువల పనులకు శంకుస్థాప చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్ , మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరండి రామాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు నల్లు కరుణాకర్ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు మాదగాని సత్యం, గ్రామ కాంగ్రెస్ నాయకులు తంతెనపల్లి ఉమా శేఖర్, దుంపటి వెంకన్న, ఉబ్బపల్లి మధుసూదన్ , బొడ్డు హుస్సేన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి ఇంచార్జి కాంగ్రెస్ నేత బండి రమేష్ పై విమర్శలా...

**సతీష్ అరోరా అక్రమ నిర్మాణాలను వెలికితీస్తాం ఆగడాలు**
**అక్రమాలపై చార్జీషీట్ విడుదల చేస్తాము..**
**కూకట్ పల్లి బీఆర్ఎస్ నియోజకవర్గం కోఆర్డినేటర్ రెడ్డి సతీష్**
**ఆరోరాకు బహిరంగ సవాల్... శేరి సతీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ ద్రోహి సతీష్ అరోరా ఉద్యమకారులను వేధించి ఎమ్మెల్యేని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు సంపాదించలేదా అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సవాల్ విసిరారు. కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కోఆర్డినేటర్ పేరుతో నియోజకవర్గంలోని కార్పొరేటర్లను దమ్మిగా చేసి అక్రమ నిర్మాణాల ను ప్రోత్సహిస్తూ కోట్లాది రూపాయలు సంపాదించారని ఆరోపించారు. రెడ్డి సతీష్ అరోరా, కూకట్ పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్ పై విమర్శలు చేసే అంతటి వాడివి అయ్యావా అని ప్రశ్నించారు. కూకట్ పల్లి జోనల్ పరిధిలో అధికారులను బెదిరించి వేలాది మంది బిల్డర్లు/ బిల్డింగ్ నిర్మాణదారుల వద్ద కోట్లాది రూపాయలు వసూలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. త్వరలోనే రెడ్డి సతీష్ అరోరా అధికారాన్ని అడ్డం పెట్టుకొని రక్తం తాగిన విధంగా అమాయకులను బెదిరించి పీల్చి పిప్పి చేశారని ఆరోపించారు. నీలో తెలంగాణ రక్తం ప్రవహిస్తే తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు వచ్చి తెలంగాణ ఉద్యమకారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సతీష్ అరోరా కూకట్ పల్లి నియోజకవర్గంలో చేసిన ఆగడాలు అక్రమాలపై చార్జీషీట్ విడుదల చేస్తామని, బాధ్యులైన అధికారులపై సైతం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని శేరి సతీష్ రెడ్డి ప్రకటించారు...

## జానకంపేట్‌లో కిరాణా దుకాణంలో చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామంలోని ఓ కిరాణా దుకాణంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి కిరాణా సామాన్లు ఎత్తుకెళ్లారు. గ్రామంలోని పెద్ద హనుమాన్ ఆలయం వద్ద గల నాగరాజు అనే వ్యక్తికి చెందిన కిరాణా దుకాణంలో గురువారం అర్థరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి సుమారు 5వేల విలువ గల కిరాణా వస్తువులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. ఈమేరకు ఎడపల్లి పోలీసులకు బాధితుడు పిర్యాదు చేయగా ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు.

## మహిళామణులందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ ఇంచార్జీ ఝాన్సీరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పల



పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని పాలకుర్తి నియోజకవర్గ ఆడపడుచులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ను ఆడపడుచులకు అందిస్తున్నామని,రాబోయే రోజుల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు అన్ని హామీలు నెరవేరుతాయన్నారు.

**పాలకుర్తి నియోజక వర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు..!**

మహాశివరాత్రి పర్వదినాన్ని నియోజకవర్గ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని,భక్తితోనే మోక్షం కలుగుతుందని,ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి భక్తి మార్గం దోహదం చేస్తుందని,ఆ మహాశివుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
09-03-2024



# జలాల్‌పురంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి శాసనసభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గ తిరుమలగిరి మండల కేంద్రంలో జలాల్ పురం గ్రామం లో మహా శివరాత్రి సందర్భంగా శ్రీశ్రీరాలింగస్వామి దేవస్థానం, శ్రీ శ్రీ స్వయంభు మహాదేవరాలింగ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలో పాల్గొని తదనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న, తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామిల్ గ్రామ ప్రజలు నాయకులు

# ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఇంచార్జి బండి రమేష్, తూము వేణు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం, ముసాపేట లోని శ్రీ సిద్ధిలింగేశ్వర స్వామి శివాలయం లో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, అభిషేకం, అర్చనలు చేసిన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ , కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరూ భోళాశంకరుడి దయవలన సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, సంతోష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

## బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్

## ఆ మహా శివుడి ఆశీస్సులు తో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

## తేళ్ళ హరి కృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి దీనబంధు కాలనీలోనీ శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి శివాలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలను నిర్వహించిన శేర్లింగంపల్లి నియోజకవర్గం బిజెపి పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్, మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, వివేకానంద నాగర్ 122 డివిజన్ బిజెపి పార్టీ ఇన్చార్జ్ దానబోయిన నర్సింగ్ రావు, అశోక్, ప్రకాష్, మాధవి, రమేష్, నాగేశ్వరరావు, అన్నపూర్ణ మరియు ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిం ది, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ ఆ మహా శివుడి ఆశీస్సులు మెండుగా అందాలని అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆ బోలాశంకరుడిని మనస్ఫూర్తిగా శిరస్సు వంచి ఆ పరమ శివుని కోరుకుంటున్నాను..

# టిపిఎస్ఎఫ్ భద్రాద్రి జిల్లా తాత్కాలిక కార్యవర్గ ఎన్నిక

## జిల్లా అధ్యక్షుడిగా కొమ్ము సతీష్ కుమార్ ఎన్నిక

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తాత్కాలిక జిల్లా కమిటీ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని దారా ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాలోని 13 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిపిఎస్ఎఫ్ సంఘానికి బై లాస్ ప్రకారం ఎన్నికలను నిర్వహించే వరకు తాత్కాలిక టిపిఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా కొమ్ము సతీష్ కుమార్ ను అలాగే 13 మండలాల అధ్యక్షులు, ప్రదాన కార్యదర్శులు, ఏకగ్రీవంగా చర్చించి ఎన్నిక చేశారు. ప్రదాన కార్యదర్శి గా ధారావాత్ బాలేజీ, ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి లక్ష్మి నారాయణ కోశాధికారిగా పొగాకు మధు సూధన్, జాయింట్ సెక్రెటరీగా నక్కా మణి కిరణ్, జాయింట్ సెక్రెటరీగా బంగారు సందీప్, మహిళా ప్రతినిధిగా అజ్మీరా విజయ లక్ష్మి, కార్య నిర్వహణ అధ్యక్షుడిగా లేళ్ల ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ గా మందపురి శ్రీనాథ్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


# శివనామ స్మరణతో మారుమోగిన దేవాలయాలు

## పల్లేరు వీరభద్ర స్వామి దేవాలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

## పల్లేరు వీరభద్రుని దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ





రిజర్వు ఫారెస్ట్ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ పల్లేరు వీరభద్ర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కాకతీయుల రాజు ప్రతాపరుద్రుడు నిర్మించిన ఈ దేవాలయం ఎంతో మహిమగలదని భక్తుల విశ్వాసం. ఈ దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర మే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గడ్, రాష్ట్రాలనుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొంటున్నారు. ఆర్టీసీ వారు ప్రత్యేకంగా కనకాద్రి గుట్ట వరకు ప్రత్యేక బస్సులను నడుపుతుంది అక్కడి నుంచి వేలాది మంది భక్తులు కాలినడకన దేవాలయానికి చేరుకుంటున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని వారి మొక్కులు సమర్పించి అనంతరం రాత్రి జరిగే స్వామివారి కల్యాణాన్ని తిలకించి భక్తులు తిరుగు ప్రయాణం చేపట్టారు. పూర్తిగా అది అడవి మార్గం కావడంతో భక్తుల శివ నామస్మ రణతో కనకాద్రి గుట్టలు మారుమోగాయి. కొండపైకి చేరుకున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులందరికీ అన్నదానం, మంచినీటి ప్యాకెట్లు, మజ్జిగను, భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ పూజా కార్యక్రమాలను వంశపార్యపరంగా విప్పర్ల వెంకట రామ కృష్ణమూర్తి, విప్పర్ల వేణు శర్మ, నిర్వహిస్తున్నారు.. ఇంత ప్రాము ఖ్యత గల ఈ ఆలయానికి చేరుకోవడానికి సరైనా రవాణా మార్గం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకొని ఆలయానికి చేరుకునే విధంగా రవాణా మార్గం ఏర్పాటు చేస్తే ఆలయం మరింతగా అభివృద్ధి చెందటంతో పాటు కాకతీయ రాజులు నిర్మించిన సంపదను కాపాడుకున్న వాళ్ళమవుతామని భక్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నాగభూషణం, కారం వెంకటేశ్వర్లు, మునీర్, ఫారెస్ట్, పోలీస్, శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ కురవి వీరభద్ర స్వామి దీవెనలు ఉండాలి...!

## ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహాశివరాత్రి సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ దంపతులు భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ని దర్శించుకొని అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మగళహారతి ఇచ్చి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.



# శ్రీరామలింగేశ్వర దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

పోచంపాడు లోని శ్రీ రామలింగేశ్వర దేవాలయం లో శివరాత్రి పర్వదిన పురస్కరించుకొని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నది తీర ప్రాంతంలో భక్తులు స్నానం చేసి ప్రత్యేక పూజలు చేసినారు ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం లో పాల్గొని అనంతరం భక్తులు తమ కానుకలను సమర్పించి స్వామి వారి ఆశీస్సులు పొందినారు ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు దేవాలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేయడం విశేషం మరియు ప్రభుత్వ ఆరోగ్య శాఖ పోచంపాడు ఆధ్వర్యంలో డాక్టర్ రాకేష్ భక్తుల కొరకు వైద్య సిబ్బంది ఏర్పాటు చేసినారు ప్రత్యేకంగా మెండోరా పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో పోచంపాడు గురుకుల బాలుర పాఠశాల ఎన్సిసి విద్యార్థులు సమాజ సేవలో మేము అంటూ భక్తులకు సహాయ కార్యక్రమాలు చేసినారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రమేష్ సత్తయ్య చందు కాంగ్రెస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఐటి కేసులో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

## స్టే పిటిషన్ కొట్టివేసిన ట్రిబ్యునల్

## రూ. 65 కోట్ల విత్‌డ్రాపై చర్యకు నిరాకరణ

**న్యూఢిల్లీ:** తమ బ్యాంకు ఖాతాలపై ఆదాయ పన్ను శాఖ(ఐటి) తీసుకున్న చర్యపై స్టే ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభ్యర్థనను ఐటి అపెల్లేట్ ట్రిబ్యునల్ శుక్రవారం కొట్టివేసింది. తమ బ్యాంకు ఖాతాల నుంచి రూ.65 కోట్లను ఐటి శాఖ అప్రజాస్వామికంగా ఉ పసంహరించిందని కాంగ్రెస్ ఆరోపించింది. తమ బ్యాంకు ఖాతాలపై ఐటి శాఖ తీసుకున్న చర్యను నిలుపుదల చే యాలని కోరుతూ కాంగ్రెస్ చేసుకున్న విజ్ఞప్తి ని ట్రిబ్యునల్ కొట్టివేసింది. అయితే తాము హైకోర్టులో అప్పీలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వుల పై కనీసం 10 రోజులు స్టే ఇవ్వాలని కాం గ్రెస్ కోరగా ఈ అభ్యర్థనను కూడా ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. 2018-19 మదింపు సంవత్సరానికి చెందిన పన్ను క్లెయిముల కు సంబంధించి ఐటి శాఖతో కాంగ్రెస్‌కు వివాదం ఏర్పడింది. తొలుత రూ. 103 కోట్ల క్లెయిములు దాఖలు చేసిన కాంగ్రెస్ ఆ తర్వాత దాన్ని రూ. 105 కోట్లకు సవరించింది. అయితే వడ్డీగా చూపిన రూ. 30 కోట్ల క్లెయిమ్‌ను రూ. 135 కోట్లకు కాంగ్రెస్ పెంచింది. వివిధ బ్యాంకులలో ఉన్న తమ ఖాతాల నుంచి రూ. 65 కోట్ల ను ఐటి శాఖ అప్రజాస్వామికంగా ఉపసంహరించింద ని ఆరోపిస్తూ ఆదాయ పన్ను అపెల్లేట్ ట్రిబ్యునల్(ఐటిఎటి) వద్ద గత బుధవారం కాంగ్రెస్ అప్పీలు దాఖలు చేసింది. ఫిబ్రవరి 16న కాం గ్రెస్‌కు చెందిన ప్రధాన బ్యాంకు ఖాతాలను ఐటి శాఖ స్తంభింపచేసింది. అయి తే..తదురి విచార జరిగే వరకు బ్యాంకు ఖాతాలను నిర్వహించేందుకు అనుమతినిస్తూ అపెల్లేట్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ అపెల్లేట్ టిబ్యునల్ వద్ద అప్పీలుకు వెళ్లింది. 100 సంవత్సరాల పార్టీ అయిన తాము క్రమం తప్పకుండా ఐటి రిటర్న్‌లు దాఖలు చేస్తున్నామని, ఎన్నికలు జరగనున్న సమయంలో ఈ విధమైన చర్య తీసుకోవడం తాము ఎ న్నికలలో పాల్గొనకుండా అడ్డుకోవడమేనని కాంగ్రెస్ ఆ రోపించిం ది.

# మహాశివరాత్రి సందర్భంగా వీరభద్ర స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి వారిని శుక్రవారం మహబూబాబాద్ యంపి మాలోత్ కవిత, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మహబూబాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ బిందు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, డాక్టర్ సీత మహాలక్ష్మి దంపతులు, కురవి జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి దర్శించుకున్నారు. శివరాత్రి జాతర వేడుకల్లో మాజీ మంత్రి బూర ఊదుతూ మిఠాయి తింటూ సరదా..సరదాగా సందడి చేశారు. అనంతరం మహిళాదినోత్సవ వేడుకలో బాగంగా కురవిలో శ్రీ వీరభద్రస్వామి వారి సన్నిధిలో మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కేక్ కట్ చేసి ఎస్ఐ రమాదేవికి కేక్ తినిపించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సత్యవతిరాథోడ్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. జాతరలో గడిపిన మాజీమంత్రి సత్యవతిరాథోడ్ తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
09-03-2024


## శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సిరెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల



నేడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన స్వయం భూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం తెల్లవారు జామున నుండే శివనామస్మరణతో మారు మ్రోగుతున్న ఆలయం.ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే ఈ జాతరకు విచ్చేసిన స్వామి వారి దర్శనానికి బారులు తీరిన భక్తులు.పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి రాగా ఆలయ ఈఓ లక్ష్మిప్రసన్న వారిని ఆహ్వానించి నూతన వస్త్రాలను అందజేశారు.ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించగా స్వామి వారిని దర్శించుకున్నారు.

## శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల గ్రామాలలోగలశివాలయాలు, ఓం నమః శివాయ అనే శివ నామస్మరణతో మారు మ్రోగాయి.మాక్లూర్ లో గల బ్రహ్మంగారి దేవాలయ శివలింగనికి ఉదయం నుండి శివభక్తులు పాల, పంచామృతాలతో ప్రత్యేక అభిషేకలు చేశారు. పూలు దళపత్రాలుస్వామివారికి సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామకమిటి అన్నిసౌకర్యాలు కల్పించింది . గంగరమంద గ్రామంలో గల శివాలయంలో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అలాగే వల్బపూర్ గల పురాతన శివాలయములో,మామిడిపల్లి చిన్నపూర్ సరిహద్దులోగల శివ పంచాయత శివాలయంలోఅలాగే మామిడిపల్లి శంబుని గుడి ఆలయములో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మాక్లూర్ కేంద్రములో బ్రహ్మంగారి ఉత్సవ విగ్రహాలను పురవిధులగుండా ఊరేగించారు నేడు శనివారం మాక్లూర్లో విడిసి ఆధ్వర్యములో మహా అన్నదానకార్యక్రం యున్నదని వీడీసీ తెలిపింది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### మీ ఎమ్మెల్యే మీ ఇంటికి అనే కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే

### మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



అశ్వరావుపేట నియోజకవర్గంలో మీ.. ఎమ్మెల్యే మీ ఇంటికి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించి నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ఇమ్మడి రామయ్య బంజర్ లో కేశబోయిన అప్పారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కేశబోయిన నరసింహారావు నిర్మిస్తున్న రచ్చబండ దిమ్మెను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ప్రజల సేవకే తన జీవితం అంకితం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి చూపిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన సాగుతుందన్నారు పార్టీలు రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చూడటమే నా ప్రధాన కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు పార్వతి, జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, దారం గోవిందరెడ్డి, సారేపల్లి శేఖర్, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, శంక శంకర్, అంతటి రామకృష్ణ, మాజీ సర్పంచు రుక్మిణి, మైనార్టీ నాయకులు ఫజల్ బక్స్, తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డ్ భూములల్లో అర్ధరాత్రి నిర్మాణాలు?

- వక్ఫ్‌బోర్డు, రిజిస్ట్రేషన్, రెవిన్యూ అధికారులు విలువైన వక్ఫ్ బోర్డ్ భూములను పరిరక్షించేందుకా..? భక్షించేందుకా?
- సర్వే నెంబర్ 913,963 లోని 3ఎకరాల 36 గుంటల వక్ఫ్ భూమి
- 1987 నుండి వివాదంలో ఉన్న భూములలో రాత్రికి రాత్రే వెలసిన బేస్మెంట్లు
- నాగరంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన
- గ్రానైట్ రాళ్ళన్ని భువనగిరి రోడ్డు వెడల్పులో మున్సిపాలిటీ తొలగించి పాత గ్రానైట్ రాళ్లే?
- ఈ సర్వే నెంబర్ల హద్దురాళ్ళను నిర్ణయించాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లాతో కోరిన భువనగిరి మైనార్టీ నాయకులు





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి పట్టణ నడిబోడ్డు లోని పురాతన భారత్ టాకీస్ పరిసరాలలో కలిగి ఉన్న 3ఎకరాల 36 గుంటల వక్ఫ్ బోర్డు భూమి 1987 నుండి వివాదాస్పద భూమిగా కొనసాగు తుంది. ఈ నేపథ్యంలో పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న కొందరు ఈ విలువైన వక్ఫ్ భూములపై కన్నేసి రాత్రికి రాత్రే లీజు పత్రాలు ఉన్నాయన్న నెపంతో సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా బీహార్ ఒరిస్సా, బెంగాల్ కార్మికుల తో బేస్మెంట్లను నిర్మించారు. గతంలో భువనగిరి ప్రధాన రోడ్డు వెడల్పు లో భాగంగా తొలగించిన భవనాలు, డ్రైనేజీల నుండి తొలగించిన ఖరీదైన గ్రానైట్ రాళ్లు ఊరు వెలుపల ఒక ప్రదేశంలో గుట్టలు గుట్టలుగా వేసిన విషయం తెలి సిందే. ఈ పాత రాళ్లతో కొంతమంది నాయకుల సహాయ సహకారాలతో అర్ధరాత్రికి రాత్రే పదుల సంఖ్యలో కార్మికుల ను రప్పించి మున్సిపల్ అధికారుల, రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలకు పోనుకోవడం పట్ల ప్రజలు మున్సిపల్ అధికారుల చిత్తశుద్ధి పై ప్రశ్నిస్తు న్నారు. ఈ క్రమంలో 1997లో అప్పటి ఉమ్మడి నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ తేదీ 19-07-1997న సర్వే నెంబర్ 913,968 లో మింజుంలా 3 ఎకరాల 36 గుంటల భూమిని పిర్ల ఈనాం భూమిగా ధ్రువీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జరిగిన లావాదేవీలన్నిటిని రద్దు పరుస్తూ స్పష్టమైన జడ్జిమెంట్ ను వెలువరించిన విషయం తెలిసిందే. తదనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులు ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చినవిషయం కూడా తెలిసిందే. అప్పట్లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు స్పెషల్ ఆఫీసర్స్ ఈ మేరకు రాష్ట్ర గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి సంబంధిత రెవెన్యూ రికార్డులుపై సర్వే నెంబర్లలో కలిగి ఉన్న 3 ఎకరాల 36 గుట్టల భూమి వక్ఫ్ బోర్డ్ భూమిగా రెవెన్యూ రికార్డులలో నమోదు చేసి ఎటువంటి లావాదేవీలు జరగకుండా సంబంధిత సబ్ రిజిస్టార్లకు గతంలో ఆదేశాలు జారీ చేసిన విషయం కూడా తెలిసిందే. అయితే కొంతమంది సబ్ రిజిస్ట్రార్ లు మున్సిపల్ అధికారులు తాత్కాలికంగా ఇచు ఇంటి నెంబర్లపై రిజిస్ట్రేషన్లు చేస్తూ కాసుల వర్షం కురిపించుకున్న విషయం కూడా తెలిసిందే. ఇది ఇలా ఉ ండగా 1954లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వక్ఫ్ బోర్డ్ చట్టం అనుసరించి ఆయా రాష్ట్రాలలో కలిగి ఉన్న వక్ఫ్ బోర్డు భూములకు రాష్ట్ర ప్రభుత్వాలు, రెవెన్యూ అధికారులు కస్టోడియంన్ లులోగా ఉంచిన విషయం చట్టం స్పష్టం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 1963 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ శాఖలలో కలిగి ఉన్న సేత్వార్, ఖాస్రా పహాని, చెస్సాల పహనీల కనుగుణంగా, ఆయా గ్రామాలలో, పట్టణాలలో కలిగి ఉన్న వక్ఫ్ బోర్డ్ భూములను గుర్తించి, సర్వే సెటిల్మెంట్ అధికారుల సహకారంతో సమగ్ర సర్వే నిర్వహించి, హద్దురాళ్లను నాటేందుకు కమిషన్ కమిటీని అప్పట్లో నియమించిన విషయం తెలిసిందే. కమిటీ లో సమర్పించిన నివేదికల మేరకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 నవంబర్ 2001 లో గజిక్ నోటిఫికేషన్ జారీ చేసి అన్ని కలెక్టరేట్, తహసిల్దార్ కార్యాలయాలకు పబ్లికేషన్ చేసిన గజిట్లను పంపించిన విషయం తెలిసిందే. భగవంతుడి పేరుతో నాటి భూస్వాములు గానం చేసిన వక్ఫ్ బోర్డ్ భూములను, భూదాన్ భూముల మాదిరిగా కాపాడాల్సిన అధికారులే, రాజకీయ నాయకుల కనుసన్నలలో భక్షకులుగా మారటతో, వేలకోట్ల రూపాయల విలువ కలిగిన వక్ఫ్ భూములు అక్రమంగా పరాధీనం కావడం, అక్రమార్కుల వరం కావడంతో దిక్కుతోచని వ్యవస్థలో వక్ఫ్ భూముల ముతవల్లీ ముస్లిం మైనార్టీలు కొట్టిమిట్లాడుతున్నారు. ఇప్పటికైనా యాదాద్రి భువనగిరి, పట్టణ, గ్రామాలు, జిల్లా వ్యాప్తంగా కలిగి ఉన్న వేలాది ఎకరాల వక్ఫ్ బోర్డ్ భూముల ను రెవెన్యూ అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించి 1987 నుండి న్యాయస్థానాల చుట్టూ, సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతూ తిరుగుతూ స్పష్టమైన ఉత్తర్వులు పొంది ఉన్న సర్వే నంబర్ 913,963 లలో మింజుంల కలిగియున్న 3 ఎకరాల 36 గుంటల భూమి నేడు సుమారు కోట్లాది రూపాయల విలువ చేసే భూములుగా మిగిలి ఉన్నాయని, ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా సంబంధిత అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించి హద్దురాళ్ళను నాటి పరిరక్షించాలంటూ భువనగిరి ముస్లిం నాయకులు తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మ తుల్లాతో శుక్రవారం కోరారు. అదేవిధంగా రెవెన్యూ రికార్డుల ప్రకారము, ప్రస్తుతం ధరణీలో నమోదై ఉన్న ఇతర వక్ఫ్ భూములను గుర్తించి పరిరక్షించాలని వారు కోరారు. అదేవిధంగా కొందరు వారికి వారే వక్ఫ్ భూముల పరిరక్షణ కమిటీల పేరుతో చలామణి అవుతున్నారని, అటువంటి వారిని గుర్తించి చట్టపర చర్యలు చేపట్టే విధంగా స్థానిక పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## ఈ నెల 12న కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షా ఈ నెల 12వ తేదీన తెలంగాణ పర్యటించనున్నారు. హైదరాబాద్‌లో ఉదయం 11 గంటలకు ఆపార్టీ నాయకులు 3 వేల మందితో నిర్వహించే సోషల్ మీడియా వారియర్స్ సమావేశానికి హాజరుకానున్నారు. లోక్ సభ ఎన్నికల్లో సోషల్ మీడియా వారియర్స్ ఏ విధంగా పని చేయాలి, ఏయే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజలను ఆకర్షించేలా పోస్టులపై దిశా నిర్దేశం చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బూత్ అధ్యక్షులు, ఆ పై స్థాయి నేతలతో భేటీ కానున్నారు. 25 వేల మంది బూత్ అధ్యక్షులు, ఆ పై స్థాయి నేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. గ్రామాల్లో ప్రతి బూత్‌లో 370 ఓట్లు వచ్చేలా కృషి చేయాలని బూత్ అధ్యక్షులకు మార్గని ర్దేశం చేయనున్నారు. సాయంత్రం 17 పార్లమెంట్ వర్కింగ్ గ్రూప్స్‌తో సమావేశమవుతారు. పార్లమెంట్ వర్కింగ్ గ్రూప్స్ సమావేశంలో 6 వేల మందితో సమావేశమై పార్లమెంట్ ఎన్నికల్లో ఏవిధంగా పని చేయాలి, పార్టీ విజయానికి కృషి చేయాల్సిన అంశాలను వివరిస్తారు.

## నేను అలా అనలేదు

### మాజీ మంత్రి హరీశ్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉద్యోగులకు జీతాలు ఇవ్వడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుండటం బాధాకరమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తనపై చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. తన ప్రసంగాన్ని తప్పు అర్థం వచ్చేలా ప్రచురించిన సదరు మీడియా సంస్థకు రిజాయిండర్ పంపించి, వార్తను సరిచేయించడం జరిగిందని వెల్లడించారు. అయినా కొందరు కావాలని ఉద్యోగులను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతు బంధు డబ్బులు ఆపి ఎసి రూములో కూర్చునే ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించింది అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తామనే ఎన్నికల హామీని నిలబెట్టు కోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పదే పదే నిలదీస్తూ వస్తున్నానని, అసెంబ్లీ సాక్షిగా ఉ ద్యోగుల పక్షాన గొంతెత్తానని వెల్లడించారు. ఎల్లపుడూ ఉద్యోగుల హక్కుల కోసం అండగా నిలిచే తనపై కొందరు కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రభుత్వ ఉద్యోగులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సంబంధించి నాలుగు కరువు భత్యాలు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని, పిఆర్‌సి గడువు ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం స్పందించాలని డిమాండ్ చేశారు. మరో వైపు హరీశ్‌రావు 800 మంది మహిళలకు ఉ చితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సిద్ధిపేట్‌లోని బాబు జగజ్జీవన్ రామ్ భవన్‌లో శుక్రవారం జరిగింది. సిద్దిపేట అర్బన్, నంగు నూర్ మండలాలకు చెందిన 800 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందారు. శిక్షణ పూర్తయిన అనంతరం వారందరికీ ఉచితంగా కుట్టు మిషన్లు హరీశ్ రావు అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావుకు లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హరీశ్ రావుకు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాలలోని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఉదయం నుండే ఆలయాలకు భక్తుల తాకిడి మొదలైంది. భక్తులు శివ లింగానికి పంచా మృతాలతో అభిషేకాలు నిర్వహించి, భస్మము, పూల మాలలతో అలంకరించారు. శివలింగాలకు పండ్లతో నైవేద్యాలు సమర్పించారు.శివాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు.జాజిరెడ్డిగూడెం శివారులో గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే పురుషులు, మహిళలు శివ నామాన్ని స్మరిస్తూ శివారాదనలో లీనమయ్యారు.ఈ కార్యక్రమంలో దాసరి సోమయ్య,గుడిపల్లి మధుకర్ రెడ్డి,నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్,కుంభం సత్తయ్య,పెద్ది శ్రీనివాస్,బింగి కృష్ణమూర్తి, తాడోజు ఆచారి,నర్సింగ కృష్ణమూర్తి,శిగ రవి కుమార్,మీల వెంకన్న,కీర్తి వెంకటేశ్వర్లు, సైదుల చిన్నరాములు,పసుల నాగరాజు, రింగు నరహరి,నిమ్మల నిరంజన్, కుంభం సురేష్,జేరిపోతుల కృష్ణ, మొగలబోయిన శేఖర్,దురుసోజు సతీష్, దంతోజు నరసింహ చారి, బండారి నవీన్ కుమార్,నర్సింగ సమ్మయ్య,నిమ్మల సందీప్, బొల్లం సైదులు, జేరిపోతుల రాంప్రసాద్, గోగుల మమత రామ్మూర్తి,పొగాకు నాగరాజు, చెన్నబోయిన వీరయ్య,గ్రామస్తులు భక్తులు ఉన్నారు.

## ముగిసిన రెండో రోజు ఆట భారీగా ఆధిక్యంలో భారత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ధర్మశాలలో టీమిండియా, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న చివరి టెస్టులో రెండో రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 8 వికెట్లకు 473 పరుగులు చేసింది. కుల్దీప్ యాదవ్ (27 బ్యాటింగ్), జస్ప్రీత్ బుమ్రా (19 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. వీరిద్దరూ 9వ వికెట్ కు అజేయంగా 45 పరుగులు జోడించడం విశేషం. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 255 పరుగులు. అంతకుముందు, ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్ లో 218 పరుగులకు ఆలౌట్ కావడం తెలిసిందే. ఓవర్ నైట్ స్కోరు 135/1తో ఇవాళ ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియా దూకుడుగా ఆడింది. కెప్టెన్ రోహిత్ శర్మ (103), శుభ్ మాన్ గిల్ (110) సెంచరీలు సాధించడం రెండో రోజు ఆటలో హైలైట్ గా నిలిచింది. కెరీర్ లో తొలి టెస్టు ఆడుతున్న దేవదత్ పడిక్కల్ (65) అర్ధసెంచరీతో మెరిశాడు. పడిక్కల్ 10 ఫోర్లు,

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066